# వరద బాధితులకు సంగం డెయిరీ ఆర్థిక సహాయం

**పొన్నూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 17**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన విజయవాడ వరద బాధితుల సహాయార్థం సంఘం డైరీ పాలకవర్గం ఆర్థిక సహాయం అందజేసింది. ఈ మేరకు సంగం డైరీ చైర్మన్, ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ రూ 50 లక్షల చెక్కును మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అందజేశారు. కార్యక్రమంలో డైరీ పాలకవర్గం, అధికారులు పాల్గొన్నారు.



10 YEAR ANNIVERSARY 2014 - 2024
# పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

# ఆకలేస్తుంది సార్...!

**అన్నం సరిగా పెట్టరు - అడిగితే తిడతారు, కొడతారు.. -టాయిలెట్లు కడిగించేది మాచేతే...**

**ఎండకు వానకు అల్లాడిపోతున్నాం.. -ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన ఉలవపాడు విద్యార్థులు**

**అప్పటికప్పుడు హాస్టల్ తనిఖీ చేసిన ఇంటూరి**

**-పద్ధతి మార్చుకోకపోతే సస్పెండ్ చేయిస్తానని అధికారులకు సీరియస్ వార్నింగ్**









**ఉలవపాడు పెన్ పవర్, సెప్టెంబర్ 17**

ఉలవపాడులోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ లో, విద్యార్థులు ఆకలితో మాడిపోతున్న దారుణ పరిస్థితి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి వచ్చింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం ఉదయం ఉలవపాడు వచ్చిన ఎమ్మెల్యేను, ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. తిండి, వసతులు సరిగా లేక అల్లాడిపోతున్నామని.. ఊబికి వస్తున్న కన్నీళ్లు దిగమింగుకుంటూ ఎమ్మెల్యేతో తమ బాధ చెప్పుకున్నారు. వారు చెప్పేదంతా విన్నతర్వాత, అక్కడి నుంచి ఎమ్మెల్యే నేరుగా హాస్టల్ కి వెళ్లి అణువణువు పరిశీలించారు. హాస్టల్ లో చాలా రూములకు, టాయిలెట్లకు తలుపులు, కిటికీలు లేవు. వంట చేసే దగ్గర, టాయిలెట్లు మొత్తం కంపు కొడుతున్నాయి. హాస్టల్ భవనం స్లాబు పెచ్చులు ఊడిపోయి శిథిలావస్థలో కనిపించింది. తమకు తిండి సరిగా పెట్టడం లేదని, ఉడికి ఉడకని అన్నం, నీళ్లచారు, పచ్చడితో సరిపెడుతున్నారని విద్యార్థులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. హాస్టల్ చుట్టూ గడ్డి పీకించడం, టాయిలెట్లు కడిగించడం, ఇంకా అనేక పనులు తమ చేత చేయిస్తున్నారని చెప్పారు.





ఈమధ్య అసలు టాయిలెట్లకే వెళ్ళనీయడంలేదని, కాలకృత్యాల కోసం బయటికి వెళుతున్నామని తెలిపారు. కందుకూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తూ అప్పుడప్పుడు మాత్రమే వచ్చి పోతుంటారని విద్యార్థులు ఎమ్మెల్యేతో చెప్పారు. ఇక్కడ ఉండే వాచ్ మెన్, ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ తమను తిడుతూ కొడుతున్నారని విద్యార్థులు వాపోయారు. ఇంకా తాము పడుతున్న కష్టాలన్నీ చెప్పుకొచ్చారు. ఒక్కొక్క విద్యార్థి చెబుతున్న బాధలన్నీ ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే... వాచ్ మెన్ ను పిలిచి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పిల్లలకు సరిగా ఎందుకు అన్నం పెట్టడం లేదు ? వారి చేత ఎందుకు పనులు చేయిస్తున్నారు ? తల్లిదండ్రులు మీ మీద నమ్మకంతో పిల్లల్ని వదిలేసి వెళితే, ఇలాగేనా చూసుకునేది ? మీ పిల్లలు అయితే ఇలాగే చేస్తారా ? ఏం తమాషాగా ఉందా ? పై అధికారులకు ఫిర్యాదు చేసి మిమ్మల్ని సస్పెండ్ చేయిస్తా ? ఇకనైనా పద్ధతి మార్చుకోండి, ఇంకోసారి పిల్లలను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఊరుకునేది లేదు, చర్యలు తీవ్రంగా ఉంటాయి అంటూ ఎమ్మెల్యే హెచ్చరించారు. హాస్టల్ వార్డెన్ వెంటనే తనను వచ్చి కలవాలని ఆదేశించారు. హాస్టల్ ను ఎందుకు తనిఖీలు చేయడం లేదని మండల స్థాయి అధికారులను గట్టిగా ప్రశ్నించారు. హాస్టల్ వ్యవహారం త్వరలోనే గాడిలో పడేలా గట్టి చర్యలు తీసుకుంటానని విద్యార్థులతో ఎమ్మెల్యే చెప్పారు. మీకు ఎలాంటి సమస్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా గాని, మెసేజ్ గాని చేస్తే వెంటనే స్పందిస్తానంటూ తన సెల్ నెంబర్ పిల్లలకు ఇచ్చారు. త్వరలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, హాస్టల్ కు నూతన భవనం నిర్మించేలా చేస్తానన్నారు. సమస్యలు వినడం, ప్రేమగా మాట్లాడడం, ధైర్యం చెప్పి భరోసా ఇవ్వడంతో... థాంక్స్ ఎమ్మెల్యే సార్ అంటూ పిల్లలు సంతోషం వ్యక్తం చేశారు.

**పేదవారి సొంతింటి కల సాకారం చేయటమే**

# ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలు**

**ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహాలను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 17**

పేదవాడి సొంతింటి కలను సాకారం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. గిద్దలూరు మండలం, ఉయ్యాలవాడ పంచాయతీలోని, సింగం పల్లె గ్రామంలో లబ్ధిదారుల యొక్కప్రధానమంత్రి అవాస్ యోజన పక్కా గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశోక్ రెడ్డి ని గ్రామ నాయకులు మేళాతాళాలతో పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి పూజాది కార్యక్రమాలు నిర్వహించి నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి రాష్ట్రంలో ఏ ఒక్కరూ నివాస గృహం లేని వారు ఉండ కూడా దనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు, నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గ్రహాలను అందచేస్తామన్నారు. అందుకు ఎన్డీఏ ప్రభుతం కృత నిశ్చయం తో ఉందన్నారు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందు కట్టుబడి ఉన్నామన్నారు గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో అరాచక పాలన సాగిందని ఆర్థిక దోపిడితో పాలకులు ఉన్నారేతప్ప ప్రజలను గాలికి వదిలేశారని ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా లేవని, వ్యవస్థలను భ్రష్టుపట్టించారని అయినా కూటమి ప్రభుత్వం వ్యవస్థలను తిరిగిఘాడిలో పెడుతూ ఆర్థిక వ్యవస్థను మెరుగు పరుస్తూ, మరోవైపు ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు చెల్లిస్తూ మరో ప్రక్క పెంషన్లు కూడా అదేసమయంలో ఇంటివద్దకే వచ్చి చెల్లిస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు ఈ సందర్భంగా గృహా యజమానులకు ప్రభుత్వ ధ్రువ పత్రాలను అందచేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, స్థానిక సర్పంచ్ జంపారపు భాస్కర్, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, చిన్న నాగిరెడ్డి, కాయల సుబ్బారావు, దాసరి విజయరాజు, చంద్రశేఖర్, కొమ్మునూరి పాపయ్య, రమేష్, మునిస్వామి రెడ్డి, అల్లూరిస్వామి, రవి, కాంత్, వెంకీ, శేషయ్య, రంగనాయకులు, మరియు సర్పంచులు, మాజీ సర్పంచులు టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకృతి పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని,**

# పరిశుభ్రమైన భారతదేశాన్ని రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**











**పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 17**

బాపట్ల జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏర్పాటుచేసిన గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర మిషన్ అమలులో ఉన్నందున పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛతా హీ భాగీధారీ, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి కర్మచారి సుభిక్ష కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. తడి చెత్తకు కుళ్ళిపోయే స్వభావం ఉన్నందున రీసైక్లింగ్ ద్వారా ప్రకృతికి ఎంతో ఉపకరించే ఎరువుగా మార్చవచ్చున్నారు. ఈ ప్రక్రియను అధికారులు సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్, ఇనుప వస్తువులు పొడి చెత్త పరిధిలోకి వస్తాయన్నారు. వాటిని సైతం రీసైక్లింగ్ చేయడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పొడి చెత్త, తడి చెత్తను వేరు పరచడం ప్రతి ఇంటి వద్ద ప్రారంభం కావాలని సూచించారు. చెత్త నిర్వహణపై ప్రజల్లో మార్పు రావాలని ఆయన సూచించారు. చెత్తను సక్రమంగా విడతీసి పరిశీలించకపోతే జల వనరులు కలుషితమై, జలాశయాలు దెబ్బతింటాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలలు, రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ సెంటర్ లు ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. రాబోయే భవిష్యత్తు తరాలకు మంచి ప్రకృతిని ఇవ్వాలని, మంచి సమాజం నిర్మిద్దామని ఆయన సూచించారు. భారత దేశాన్ని పచ్చగా చేయడానికి ప్రధానమంత్రి మోడీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ 2026 సంవత్సరం వరకు కొనసాగుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలవడానికి 400 సంవత్సరాలు సమయం పడుతుందనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని క్రమేపి పూర్తిగా తగ్గించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే వాటిని ప్రతి ఒక్కరు గుర్తించి, వాటి వినియోగం మానాలని ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాగా పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ చూడాలి, బీమా పథకాలను వర్తింపజేయాలన్నారు. ప్రజల సంక్షేమం కొరకే ప్రభుత్వం పని చేస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ప్రజలంతా బాగుండాలి, ఆరోగ్యమైన సమాజం నిర్మించడానికి ప్రధానమంత్రి మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టారన్నారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం మనుషులకు ఎంతో నష్టం కలిగిస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధికి కారకాలుగా మారుతాయన్నారు. ప్రజల ఆయుష్షు పెరగాలంటే ప్రకృతి సహకరించేలా పర్యావరణం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కలుషితమైన నీటిని, ఉప్పునీటిని శుద్ధ జలంగ్గా మార్చి వినియోగించుకునేలా ఎస్ టి బి ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. పరిశుభ్రమైన బాపట్లగా రూపు రేఖలు మార్చడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. 15 రోజులపాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ప్రజలు ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు అక్టోబర్ రెండో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతాయని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ తెలిపారు. ప్రజారోగ్యమే లక్ష్యంతో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను పారిశుద్ధ్య కార్మికులు చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం శివకృష్ణ, డి ఆర్ డి ఏ పి డి వై పిచ్చిరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యం..

# అక్రమార్కుల భోజ్యం

**అక్రమార్కులకు అధికారులకు సంబంధం ఏమిటి ?**

**అధికారానికి అధికారులు భయపడుతున్నారా!**

**అక్రమబియ్యం పట్టివేత పై ఉన్నతాధికారులు విచారిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం**

**నామమాత్రంగా చర్యలు**

**రేషన్ మాఫియాకు కు అడ్డుకట్ట వేసేవారే లేరా?**

**ఎపిసోడ్ 2**





EXCLUSIVE PEN POWER
పెన్ పవర్ ప్రత్యేక కథనం

**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 17**

మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. వాహనాల్లో టన్నులు కొద్ది బియ్యం రాష్ట్రాలు దాటుతున్నాయి. నిఘా ఉంచి దాడులు చేయాలన్నా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. మండలంలో ఇటీవల కూడా పలు గ్రామాల్లో భారీగా పేదల బియ్యం అక్రమార్కులు నుంచి రాష్ట్రాలు దాటిపోయినట్లు తెలుస్తుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కులకు ఈవ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది . తక్కువ ధరకు కొని ఇతర ప్రాంతాలకు తరలించి పేదలకు పంపిణీ చేయాల్సిన బియ్యం రేషన్ షాపు నుంచి నేరుగా అక్రమార్కులు చెంతకు చేరుతున్నాయి. ఈ క్రమంలో భారీ ఎత్తున అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తోంది . నిఘా ఉంచాల్సిన అధికారులు ఎప్పుడో ఒకసారి వచ్చి చుట్టం చూపుగా పైపైన తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. సంబంధింత అధికారులకు సమాచారం ఇచ్చిన సమయాల్లో మాత్రమే మమా అనిపిస్తున్నారు. అధికారులు తనిఖీ లేకపోవడంతో తరలింపుదారులు యదేచ్ఛగా తమ పని దర్జాగా కానిస్తున్నారు. నాలుగు రోజుల కిందట మండలంలోని పెద్ద అలవలపాడు పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ లో బయటపడ్డ 112 బస్తాల అక్రమ బియ్యం కూడా అదే స్థావరంలో వారం రోజుల నుంచి నిల్వ ఉంచారని అధికారులకు సమాచారం ఉన్న పట్టించుకోకుండా అక్రమార్కులకు అండగా నిలిచినట్టు తెలుస్తోంది ?. ఇటీవల జరిగిన సంఘటన లో విషయం అంతా తెలిసి కూడా పట్టించుకోకుండా ముందుగా అక్రమాలతో అన్ని విషయాలు సంప్రదింపులు జరిపినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి?. అక్రమాలకు ఫోన్ చేసి జాగ్రత్తగా ఉండమని అధికారులే సలహాలు సూచనలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం?చాలాసార్లు బియ్యం వాహనాలు పట్టుబడ్డాయి. ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తే..అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయవచ్చు. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కానీ ఇక్కడ అదే కుదురు అన్నట్టు అధికారానికి అధికారులు భయపడుతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా పీసీ పల్లి లో జరుగుతున్న అక్రమ రేషన్ మాఫియా పై ఉన్నతాధికారులు రంగంలో దిగి విచారిస్తే వాస్తవాలు వెలుగులో వచ్చే అవకాశం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మల్లవరంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం




**పొదిలి, ఎం పవర్ సెప్టెంబర్ 17**

మండలంలోని మల్లవరం గ్రామంలో మంగళవారం నాడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇండ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు అలాగే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని, వాటికి దూరంగా ఉండాలని వారు ప్రజలను సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్ సుబ్బయ్య, ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మల్లవరం వెంకట్రావు, ఈ ఓ ఆర్ డి సాయిశివరావు, పంచాయతీ కార్యదర్శి గోపి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేవూరు హైస్కూల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంఇఓ గోవర్ధన్



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 17:**

మండలంలోని చేవూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎంఇఓ-2 గోవర్ధన్ మంగళవారం ప్రారంభించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్ఫాండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని అన్నీ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల చేవూరులో మండల విద్యా అధికారి-2 గోవర్ధన్ చిన్నారికి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఎన్ఎం మరియు ఆరోగ్య సిబ్బంది విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు మింగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఏఎన్ఎం డి.అనురాధ మరియు ఆరోగ్య సిబ్బంది, బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు సరఫరా



**పలమనేరు సెప్టెంబరు 17,(పెన్ పవర్)**

జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అల్వేందుజోల్ మాత్రలు అందించామని ఎమ్.ఈ.ఓ.లీలారాణి తెలిపారు.ఈసందర్భంగా మంగళవారం దొడ్డిపల్లె ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించి విధ్యార్థులకు అల్పండోజోల్ మాత్రలు ఇస్తూ మాత్రాలు యొక్క ఉపయోగాలు వివరిస్తూ,ఈమాత్రలు యాంటీపారాసిటిక్ ఔషాదం అన్నారు. ఇది పరాన్న జీవి ముట్టడివలన సంబవించే అనేక వ్యాధుల నుండీ రక్షిస్తుందని,ఒకటి నుండి 19సంవత్సరాల వరకు ఉండే వయస్సు పిల్లలు కచ్చితంగా వేసుకోవాలని ఆమె అన్నారు.ఈకార్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర,సి.ఆర్.ఎం.టిలు రంజిత్ కుమార్, రెడ్డెమ్మ,అంగన్వాడి సూపర్వైజర్ ద్రాక్షాయని,ఏ.ఎన్.ఎం చాముండేశ్వరి, ఆశా వర్కర్ సావిత్రి, అంగన్వాడి టీచర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో స్వచ్ఛత సేవా కార్యక్రమ ప్రదర్శన




**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 17**

పొదిలిలో మంగళవారం నాడు స్వచ్ఛత సేవా కార్యక్రమం ప్రదర్శన జరిగింది పొదిలి నగర పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛత సేవా ప్రదర్శన కార్యక్రమం ఎంతో అట్టహాసంగా నిర్వహించారు స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నుండి ప్రారంభమైన స్వచ్ఛత సేవా కార్యక్రమాలు ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల్లో గుండా సాగింది అలాగే స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా పొదిలి మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను అరికట్ట వచ్చుని చెప్పారు పొదిలి నగర పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, నగర పంచాయతీ పారిశుద్ధపు కార్మికులకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయితీ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ భూపాల్ రెడ్డి, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, ఏఎన్ఎంలు, సచివాలయ అధికారులతో పాటు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మండల తెలుగుదేశం నాయకులు షేక్ జిలాని భాష, ముల్లా కుద్దూస్, పారిశుద్ధపు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన భారత దేశాన్ని రూపొందించు కుందాం

### ప్రకృతి పరిశుభ్రతకు ప్రాధాన్య ఇవ్వాలి -ఈకార్యక్రమంలో మనకు మనమే నడుంబిగించాలి

### చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదు -మునిసిపల్ కమీషనర్ వెంకట దాస్





**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్17**

స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని గిద్దలూరు నగరపంచాయతీ లో మంగళవారం నగరపంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిచారు పలు ప్రాంతాల్లో స్వచ్ఛతా హి సేవ నిర్వహించారు . ఈసందర్భంగా కమీషనర్ వెంకటాదాస్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు స్వచ్ఛతా హి భాగీధారి,సంపూర్ణ స్వచ్ఛతా,, సఫాయి ,కర్మచారి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.తడి చెత్త కు కుళ్లి పోయే గుణం ఉంటుందని దాన్ని రీ సైకిలింగ్ చేయాలన్నారు ప్లాస్టిక్ వస్తువుల వినియోగం ఎంతో నష్టం కలిగిస్తుందన్నారు ప్రజల ఆయుప్రమాణాలు పెరగాలంటే ప్రకృతి సహకరించేలా పర్యావరణాన్ని పరిరక్షించు కోలాన్నారు ప్రజలందరూ క్షేమంగా ఆరోగ్యాంగా ఉండాలని భారత ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈకార్యక్రమానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు అక్టోబర్ 2 వరకు ఈపారిశుద్య కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు గిద్దలూరు నగరపంచాయతీ ని శుభ్రమైన నగరపంచాయతీ గా తీర్చి దిద్దుకుందామన్నారు నగరపంచాయతీ పరి శుభ్రతకు నగరపంచాయతీ లోని ప్రజలు సహకరించాలని , చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని చెత్త బండ్లు వచ్చినప్పుడు అందులో వేయాలన్నారు సైడ్ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని కోరారు కార్యక్రమంలో కౌన్సిలర్ కార్యాలయం సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొని స్వచ్ఛతా హి ప్రమాణం చేశారు.

## గుడ్లూరులో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ప్రారంభం

### ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు





**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 17:**

స్వచ్ఛ తాహి సేవ-2024 కార్యక్రమాన్ని ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో ఎక్కువ మంది ప్రజలతో భాగస్వామ్యాన్ని నెలకొల్పి, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే భావనను బలోపేతం చేయాలనే లక్ష్యంతో పిలుపు నివ్వగా, మండల కేంద్రమైన గుడ్లూరులో తొలిరోజు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ఇంచార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వర్లు(ఎఓ) ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభం అయినది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలిరోజు 17న మానవహారం, పరిశుభ్రతపై మెగా డ్రైవ్, ఆరోగ్య సంరక్షణ సేవలు నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ కు చేరుకొని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకీర్తి శంకర్ మాట్లాడుతూ స్వచ్ఛత పట్ల భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకొని స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి మోడీ మన్ కీ బాత్ ప్రసంగంలో జాతికి పిలుపునిచ్చారన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి రోజు పెద్ద ఎత్తున ప్రజలందరి భాగస్వామ్యంతో శ్రమదానం ద్వారా అపరిశుభ్ర ప్రాంతాలను పరిశుభ్రపరచే సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం ఉంటుందని, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎఓ వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్ మోహన్ రావు, సెక్రటరీలు మహేష్, అనూష, ఉపాధ్యాయులు సుధాకర్, ఏ.ఎన్.ఎం శ్రావణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 17**

దేవ శిల్పి, ఆహార ప్రధాత విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం నాడు పొదిలిలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అదేవిధంగా స్థానిక లైబ్రరీ కార్యాలయంలో లైబ్రేరియన్ శ్యామ్ సన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఆయా కార్యక్రమాల్లో మండల తహసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ అరుణ, ఇన్చార్జి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సుబ్బారావు తో పాటు కార్యాలయ సిబ్బంది, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో రక్తహీనత లోపమును నివారించవచ్చు

### సూపర్వైజర్ కె.కామేశ్వరి -మోచెర్ల-2లో పౌష్టికాహర మాసోత్సవాలు.






**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 17**

పౌష్టికాహారం తీసుకోవడం వలన రక్తహీనత లోపమును నివారించవచ్చునని ఐసీడీఎస్ సూపర్వైజర్ కామేశ్వరి అన్నారు. ఉలవపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధి గుడ్లూరు మండలంలోని తెట్టు సెక్టార్ లోని మోచెర్ల-2 అంగన్వాడీ సెంటరులో పౌష్టికాహర మాసోత్సవాలు కార్యక్రమము ఐసీడీఎస్ సూపర్వైజర్ కామేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలకు, చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత గురుంచి తెలియజేశారు. గర్భవతులకు, బాలింతలకు కిశోర బాలికలకు రక్తహీనత గురించి కూడా క్లుప్తంగా తెలిపారు. అలానే వ్యక్తిగత పరిశుభ్రత, చిరుధాన్యాలు గురించి తెలియజేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహర పదార్థలు గురించి వివరించి, ఆకుకూరలు, పండ్లు, కాయకూరలు, పాలు, పాలపదార్థాలతో పాటు సజ్జలు, రాగులు, జొన్నలు తదితర చిరుదాన్యాలను ఎక్కువగా, తీసుకొనవలెనన్నారు. వీటన్నింటినీ ఆహారంగా తీసుకొనడం వలన పౌష్టికాహార లోపాన్ని, రక్తహీనతను నివారించవచ్చునని సూపర్వైజర్ తెలిపారు. అనంతరం చిన్నారులకు నులిపురుగుల నివారణకు అల్బెన్డాజోల్ మాత్రలు మింగించడం జరిగినదని ఆమె తెలిపారు. సెప్టెంబర్ 1నుండి 30వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ మాసోత్సవాలు నిర్వహించడం జరిగినదని కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమములో కార్యకర్తలు సీహెచ్.వరలక్ష్మి, ఏ.కొండమ్మ, వీ.అలివేలమ్మ, జే.భాగ్యలక్ష్మి, టీ.ప్రశాంతి, ఏ.ఎన్.ఎం ఎమ్.అనిత, ఆశాకార్యకర్త ఏ.కరుణ మరియు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రంగయ్య నాయుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం

**పలమనేరు సెప్టెంబరు 17,(పెన్ పవర్):**

మాజీ వైస్ ఎంపీపీ రంగయ్యనాయుడు మృతి పట్ల పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. పలమనేరు మండలం మొరం పంచాయతీ రామాపురం గ్రామానికి చెందిన రంగయ్య నాయుడు అనారోగ్యం కారణంగా ఆసుప్రతిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.పలమనేరు మండల రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన రంగయ్య మృతి బాధాకరమని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తపరిచారు. ఇంకనూ రంగయ్య నాయుడు మృతికి ఆయన బాల్యమిత్రులు మొరం శ్రీనాథ్ రెడ్డి, గంగవరం గుజిరీ హేమనాథ్ రెడ్డి,పూల మోహన్,వి.ఎస్.మోహన్,ఎస్.ఎమ్.నవీన్ తదితరులు సంతాపం తెలిపారు.



## కావలిలో స్వచ్ఛతహి సేవ ర్యాలీ




**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 17**

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించాలి ఆదేశాలు జారీ చేసింది. దానిలో భాగంగా ఈరోజు కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు ప్రజలు ప్రజాప్రతినిధులు ఉద్యోగస్తులతో కలసి స్వచ్ఛతహి సేవ పై ఎంపీడీవో కార్యాలయం నుండి ఉదయగిరి బ్రీజ్జి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ లో మనవహారం చేసి స్వచ్ఛ శపథం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రత గురించి ఆలోచించాలని అందరినీ పరిశుభ్రంగా ఉండేటట్లు ప్రోత్సహించాలని మన ఊరు, మన ప్రాంతం, మన వీధి, ప్రతి ఒక్కటి పరిశుభ్రంగా ఉండేటట్లు గా అందరికీ అవగాహన కల్పించాలని స్వచ్ఛమైన దేశము గా ఉన్నప్పుడే ఆరోగ్యమైన దేశంగా ఉంటుందని ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు రోజువారీ జరుగు పలు కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ దేశ పరిశుభ్రతకు స్వచ్ఛతకు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆలూరి కొండమ్మ, మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య,ఏపీఎం కాంతారావు ,ఏపీఓ పెంచలమ్మ,రహీం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మహమ్మద్ అబ్దుల్ అలీం,లోక్ అదాలత్ కమిటీ సభ్యులు మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం

### కందుకూరులో స్వచ్ఛత హి సేవ ర్యాలీ
### పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి, సబ్ కలెక్టర్ శ్రీపూజ











**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 17**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అక్కడ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగిన ర్యాలీకి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. విద్యార్థినీ విద్యార్థులతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది, టిడిపి నేతలు పాల్గొన్నారు. చివరిగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించగా, మున్సిపల్ కమిషనర్ కే.అనూష అందరితో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు తమ తమ ఇళ్ళను పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, తద్వారా కందుకూరు మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే, ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్యం, స్వచ్ఛ వాతావరణం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తుచేశారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, చెత్తనుంచి సంపద తయారీ కోసం షెడ్లు, నాడెప్ తొట్లు భారీగా నిర్మించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అంతకుమించిన ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సబ్ కలెక్టర్ శ్రీ పూజ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా అక్టోబర్ రెండు వరకు వార్డులు, పల్లెల్లో ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కలిసి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్ ను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న ట్రీట్మెంట్ గురించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు


### ఎస్.ఐ వెంకటరావు
### రెండు ట్రాక్టర్లు స్వాధీనం కేసు నమోదు



**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 17**

అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, పట్టుబడిన వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందని గుడ్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.వెంకట్రావు తెలిపారు. సరియైన అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్ఐ మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై వెంకట్రావు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దప్పలంపాడు వద్దగల మన్నేరు నుండి ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం అందడంతో ఎస్సై తన సిబ్బందితో వెళ్లి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పరిశీలించారు. ఇసుక తరలింపునకు సంబంధించి సరియైన పత్రాలు ట్రాక్టర్ వాహన చోదకుల వద్ద లేకపోవడంతో రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని, డ్రైవర్లను అదుపులోనికి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పట్టుబడ్డ రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటరావు ఈ సందర్భంగా తెలియజేశారు.

## లక్ష రూపాయలు పలికిన గణేష్ లడ్డు



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 17**

పట్టణంలోని రాళ్ళవిధి లో ఉన్న బ్రహ్మంగారి గుడి వద్ద విశ్వబ్రాహ్మణ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన 11 రోజులు పూజలు అందుకున్న లడ్డు వేలంపాటలో భారీ ధర పలకడం జరిగింది. కందుకూరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వడ్లమాడి శేఖర్ ఒక లక్ష రూపాయలు కీ లడ్డును సొంతం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ గణేష్ కమిటీ సభ్యులు కొమ్మర్ల విజయ్, రాలి ప్రసాద్, నరేంద్ర,హరి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలుగా ఉంచుదాం







కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 17

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మోపాడు గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ర్యాలీగా సచివాలయ సిబ్బంది గ్రామస్తులు భారీ ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు వ్యాధులు రావని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్రామంలో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## పందిళ్ళపల్లిలో రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



వేటపాలెం,పెన్ పవర్ సెప్టెంబర్ 17

వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై వెంకటేశ్వర్లు మంగళవారం పట్టుకున్నారు. ఇసుక లోడ్ తో సహా ట్రాక్టర్లను వేటపాలెం పోలీస్ స్టేషన్ కి తరలించి డ్రైవర్లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా చట్టరీత్యా నేరమని,మండలంలోఎవరూ కూడా ఇవి చేయరాదన్నారు. పోలీసు శాఖ నిరంతరం నిఘాపెట్టి దాడులు చేస్తుందన్నారు.

## నాకు న్యాయం చేయండి సారూ

### బాధితురాలు రుక్మిణమ్మ

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 17**

నలగట్ల రుక్మిణమ్మ అనే కొండా పురం మండలం నేకునాంపేట గ్రామస్థురాలయినతనను సదరు గ్రామం లో నివాసులు నలగట్ల పావని, నలగట్ల కోటమ్మ, రొడ్డా శివశంకర్ లు కలిసి దాడి చేసి కొట్టి గాయపరిచారని, పోలీస్ రిపోర్ట్ ఇచ్చినా తనగోడు ఎవరు పట్టించుకోలేదని రుక్మిణమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. మంగళ వారం కావలి పట్టణం లోని "జర్నలిస్ట్ క్లబ్ "లో ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన గోడు వెళ్ళబోసుకుంది. తనకు న్యాయం జరిపించాలని మీడియా మిత్రులను కోరింది. తనమీద ఒక పథకం ప్రకారం పాత కక్ష్యలను కడుపులో పెట్టుకుని నలగట్ల పవని, తన ఇంటిముందుకు వచ్చేలా మురుగు నీటిని వదులుతూ ఉండగా, తాను పిలిచి అడిగానని, వెంటనే పవని, కోటమ్మ, శివశంకర్ లు సెప్టెంబర్ 2వ తేదీ మధ్యాహ్నం తన ఇంటిమీదకు వచ్చి దాడి చేసి, కొట్టారని తెలిపింది. ఈ విషయమై తాను కొండాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని, అయినా వారం రోజులపాటు ఎస్. ఐ. తన ఫిర్యాదును పట్టించుకోలేదని వాపోయింది. కావలి డిఎస్పికి,నెల్లూరు ఎస్. పి.కి కూడా ఫిర్యాదు చేశానని. ఇంతవరకు పోలీసులు పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు తనను కొట్టిన నిందితులు అధికార పార్టీ అండతో తనను బెదిరిస్తున్నారని, తనను చంపేస్తామంటున్నారని, రుక్మిణమ్మ ఆరోపించింది. వారి భారీ నుండి తనకు రక్షణ కల్పించి, నిందితులను కఠినంగా శిక్షించాలని, తనకు న్యాయం జరిగేలా విలేకరులు అధికారుల దృష్టికి వచ్చేలా చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేసింది.




## స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడులో విద్యార్థుల ర్యాలీ..

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి



**ఉలవపాడు పెన్ పవర్, సెప్టెంబర్ 17**

ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటే, గ్రామం మొత్తం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. పారిశుద్ధంపై నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. అధికారులు, కార్మికులు పారిశుధ్య నిర్వహణపై బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో వ్యాధులు పొంచి ఉంటాయని, అవి ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, ప్రతి పంచాయతీకి ఇటీవల విడుదలైన ఆర్థిక సంఘం నిధులను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు పెట్టుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. మొదట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి, అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, మానవహారంగా నిలబడ్డారు. పరిసరాలు పరిశుభ్రతపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎంఈఓ శివనాగేశ్వరరావు, సర్పంచ్ నాగలక్ష్మి, కార్యదర్శి విజయమ్మ, సిడిపిఓ అరుణ, మండల టిడిపి అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, ఉలవపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు అంచుపోగు వాసు, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు సన్నెబోయిన ప్రభావతి, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, పార్టీ నాయకులు చింతల సింగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావినూతల రమేష్, బడితల శివప్రసాద్, సాంబమూర్తి, అమ్మనబ్రోలు శివ, శ్రీహరి చిరితోటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రారంభోత్సవం



**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 17:**

అవాస్ యోజన పథకంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని మహాదేవపురం లేఅవుట్ లో నిర్మించిన గృహంను కందుకూరు మున్సిపల్ కమిషనర్ అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవాస్ యోజన పథకం ద్వారా లబ్ధిదారులు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవటం జరిగిందని వివరించారు. కందుకూరు గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ డి ఈ సిహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాదేవపురం, కొండముడుసు పాలెం గ్రామంలో ని (పీఎం వై గ్రామీణ ఆవాస యోజన) లో నిర్మించిన గృహాలను లబ్ధిదారులు ప్రారంభోత్సవం చేశారని చెప్పారు. మహాదేవపురం లేఅవుట్ లో 596 మంజూరు కాగా ,305 గృహాలు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన గృహాలు వివిధ స్టేజీల్లో ఉన్నాయని బి ఎల్ స్టేజిలో 205 ,ఎల్ ఎల్ స్టేజిలో 18 , ఆర్ ఎల్ స్టేజిలో37, ఆర్ సీస్టేజిలో 31 ఉన్నాయని తెలిపారు. 2025 మార్చి లోపు గృహాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్, ఫయాజ్ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ లు , గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యువత రక్తదానం చేయడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలి :సీఐ వెంకటేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 17**

రక్త దాతల వాట్సాప్ సమూహము ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం కందుకూరు లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.వేంకటేశ్వర రావు రిబ్బన్ కత్తిరించి రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత రక్త దానం తో రోగులను కాపాడుట సామాజిక బాధ్యత గా చేసుకోవాలని అన్నారు. బ్లడ్ డోనార్స్ గ్రూప్ సభ్యులు తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో రక్త దానం చేసి ప్రాణాపాయం లోని రోగులను కాపాడుట గొప్ప విషయం అన్నాడు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బెల్లం జయంత్ కుమార్ మాట్లాడుతూ బ్లడ్ డోనార్ గ్రూప్ సభ్యులు అర్ధరాత్రి సమయంలో కూడా స్పందించి దూర ప్రాంతాలకు కూడా వెళ్ళి స్వచ్ఛందంగా రక్త దానం చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ గ్రూప్ లో వున్న తాను కూడా తన యొక్క అరుదైన గ్రూప్ ఏ బి – నెగెటివ్ రక్తాన్ని అనేక సార్లు రక్త దానం చేసానని అన్నారు. ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ఇన్చార్జి మంగళగిరి నరసింహరావు మాట్లాడుతూ ఇప్పుడు ఒంగోలు రెడ్ క్రాస్ లో అధునాతన యంత్ర. పరికరాల ద్వారా ఒకరు దానం చేసిన రక్తాన్ని ఐదుగురికి ఇవ్వగలం, ఏ రోగిని కూడా బదులు రక్తం అడగకుండా సురక్షితమైన రక్తాన్ని అందిస్తున్నాము కాబట్టి ఒంగోలు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సేవలు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. డాక్టర్ . చక్కా వెంకట కేశవ రావు రక్త దాతలకు అభినందనలు తెలిపారు. సక్షం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చన్నా వెంకట రామాంజనేయులు ఈ గ్రూపు లోని రక్త దాతల సేవలను వివరించారు. కందుకూరు పట్టణ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ , గ్రూపు అడ్మిన్ పూరిపత్తి .శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ, రక్త దాన శిబిర నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమంలో 41 మంది రక్త దానం చేశారు.


## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 17**

పట్టణంలో కనిగిరి రోడ్డు అడితీల వద్ద ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం సంచాలకులు సంచాలకులు ఆలూరి హరిబాబు విశ్వకర్మ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, పట్టణ అధ్యక్షులు మానేపల్లి ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి చుండి మురళి, కార్యదర్శియద్దనపూడి శ్రీధర్, వి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ విశ్వానికి మొదట ఇంజనీర్ విశ్వకర్మ అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ జయంతి నాడే మోడీ పుట్టినరోజు రావడం అన్నారు.




అంతకుముందు విశ్వబ్రాహ్మణులు అందరూ కలిసి విశ్వకర్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన



కార్యనిర్వకలను అభినందించారు. కందుకూరు పట్టణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, స్కిల్ సెంటర్ వలన ఎంతోమందికి ఉపాధి జరుగుతుందని ముఖ్య అతిథులనుకోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మువ్వల భూషయ్య, చిన్ని పాండురంగయ్య, కొత్తపల్లి జగన్మోహనా చారి సుబ్బారావు,పతకమూరి సుబ్బారావు, అల్లూరి చంద్రశేఖర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆవాస్ యోజన గృహ ప్రవేశం





**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 17**

మండలంలోని పోకూరు గ్రామ పంచాయతీ లో ప్రధాన మంత్రి ఆవాస యోజన గ్రామీణ పథకము ద్వారా నిర్మించిన గృహ ప్రవేశం అట్టహాసంగా జరిగినది. లబ్ధిదారులైన అప్పనబోయిన మాల్యాద్రి, దండిబోయిన నరసమ్మ కు గృహ ప్రవేశం అనంతరం అధికారికంగా మండల అధికారులు యజమానికి ఇంటి తాళాలు అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో అప్పనబోయిన మాధవ , సోమినేని తిరుమలరావు, నల్లమోతు రవీంద్ర , నవులూరి సుబ్బానాయుడు , ఘట్టమనేని లక్ష్మీనారాయణ , రావి కృష్ణ , దొండిమద్దెల నాగభూషణం , గురిజాల బెంజిమాన్, మరియు హౌసింగ్ అధికారులు శ్రీనాథ్, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రమన్యం , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మార్తాల భాస్కర్ మనోజ్ ను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల

**వైద్య ఖర్చుల నిమిత్తం**

**40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**





**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 17**

పామూరు మండలం కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మార్తాల మాల్యాద్రి కుమారుడు మార్తాలా భాస్కర్ మనోజ్ ఇటీవల రోడ్డు గాయపడ్డాడు విషయం తెలుసుకున్న కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి 40000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా కుటుంబానికి భరోసాను కల్పించారు కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య పామూరు సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి , బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ నీలం వెంకట రమణయ్య, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం నక్క మాల్యాద్రి రెడ్డి పిచ్చాలా తిరుపతిరెడ్డి ఇరగల వెంకటేశ్వర రెడ్డి ఎంపీటీసీ నీలం శ్రీరాములు నీలం వెంకటేశ్వర్లు రోసి రెడ్డి వైయస్ రెడ్డి వెంకటరెడ్డి కాకర్ల నరసింహ పిచ్చల బ్రహ్మారెడ్డి సుబ్బారెడ్డి, హెచ్ఎంపాడు నాయకులు ఆదినారాయణ రెడ్డి, తాతపూడి నాని, గోన జేమ్స్, గంజి వెంకటేశ్వర రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీను గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 17**

పొదిలిలో మంగళవారం నాడు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశ అభివృద్ధి శరవేగంగా సాగుతుందన్నారు పేదరికం, ఆకలి చావులు, ఉగ్రవాదం, అవినీతి లేని నవభారత నిర్మాణం కోసం ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి అందరూ బాసటగా నిలవాలని విజయలక్ష్మి కోరారు అనంతరం నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బెల్లం కొండ కళాశాలలో పేద విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు చంద్రశేఖర్, మాకినేని ప్రతాప్సింహ, తోట శ్రీనివాసులు, సుబ్బారావు, భార్గవ నాయుడు, డి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొమరోలులో ఘనంగా స్వచ్ఛతా హైసేవ కార్యక్రమాలు నిర్వహణ

**గ్రామ సచివాలయాల కార్యదర్శుల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత నిర్వహణ**

**నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసిన సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థులు,స్వచ్ఛభారత్ కార్మికులు**









**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 17**

జాతిపిత మహాత్మా గాంధీ కలలను సహకారం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ తమీం అన్సారుయా ఆదేశాల మేరకు మంగళవారం కొమరోలు లోని గ్రామ సచివాలయ కార్యదర్శులు సిబ్బంది ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు .భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని స్వచ్ఛ తా హై సేవా కార్యక్రమంలో భాగంగా కొమరోలు గ్రామ సచివాలయాల కార్యదర్శులు శ్రీనివాసులు ,స్వర్ణలత, మండల స్వచ్ఛభారత్ కార్యక్రమ కన్వీనర్ బి జె యం. ఆర్నాల్డ్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆ కార్యక్రమాలకు మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఆ సందర్భంగా గ్రామ సచివాలయాల సిబ్బంది స్వచ్ఛభారత్ కార్మికులు తదితరులు గ్రామ సచివాలయాల ప్రాంగణంలో పరిసరాలను పరిశుభ్రం చేసి అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయ కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛభారత్ హై సేవా కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నినాదాలు చేశారు. ఆ కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశ్విని కుమార్ స్వచ్ఛతా హైసేవ ప్రతిజ్ఞ చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,పరిసరాల పరిశుభ్రతపై అందరికీ అవగాహన కల్పించాలని ,పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని గ్రామ సచివాలయాల కార్యదర్శులు శ్రీనివాసులు స్వర్ణలత తెలిపారు. స్వచ్ఛతా హై సేవ కార్యక్రమం ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి వరకు ప్రతిరోజు జరుగుతుందని వారు తెలిపారు. స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది స్వచ్ఛభారత్ కార్మికులకు, ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థినీ విద్యార్థులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు బాధ్యతగా నిర్వహించాలి








**పెన్ పవర్ కంభం సెప్టెంబర్ 17**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ త హి సేవ స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కంభం మండలంలోని దర్గా గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం ఎంపీపీ తులసమ్మ జడ్పిటిసి కొత్తపల్లి జ్యోతి ప్రారంభించారు. గ్రామంలో అవగాహన కోసం ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు .ప్రజల భాగస్వామ్యంతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేయడం జరిగింది. స్వచ్ఛ హి సేవ స్వచ్ఛభారత్ వలన కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్యక్రమాలను ఎంత పెద్ద ఎత్తున చేపట్టే అధికారులను ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్తులను చేయడం అభినందనీయమన్నారు. గ్రామాలలో ప్రజలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించినప్పుడే గాంధీజీ కలలు కన్న స్వచ్ఛభారత్ యొక్క ఉద్దేశం సంపూర్ణం అవుతుంది అన్నారు .గ్రామ స్థాయిలో కానీ పట్టణ స్థాయిలో కానీ పారిశుద్ధ్యం బాగుంటుంది .అంటే కేవలం స్వచ్ఛభారత్ కార్యక్రమం తోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టి మండల స్థాయిలో మంచి పేరు వచ్చే విధంగా తోడ్పడాలని కోరారు సమావేశ అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్ తహసిల్దార్ వి కిరణ్ ఈవో ఆర్ డి విజయలక్ష్మి కొత్తపల్లి శీను చెగిరెడ్డి ఓబుల రెడ్డి పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రవేట్ ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేసే డ్రైవర్ల కి క్లీనర్లకి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి- సిఐటియు




**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 17**

వివిధ ప్రవేట్ స్కూల్ లలో పనిచేసే డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలపై గిద్దలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేసి అనంతరం గిద్దలూరు తహసీల్దార్ కు వినతి సమర్పించారు ఈ సందర్భంగా గిద్దలూరు ఏరియా లోని ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్ల వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర లో వివిధ ప్రవేట్ స్కూళ్లలో స్కూల్ బస్సు నడుపుతున్న డ్రైవర్లు క్లీనర్లు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసే కార్మికులందరికీ ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన డ్రైవర్ల అందరికీ ఎలాంటి షరతులు లేకుండా వృద్ధాప్య పెన్షన్, ప్రమాద బీమా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సిఐటియు నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రంగంలో చాలామంది కార్మికులు జీవనం సాగిస్తున్నారని ఈ కార్మికులను ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 21ని రద్దు చేయాలని ఈ చలానాలను రద్దు చేయాలని, ఆటోలను నిలుపుకునేందుకు ఆటో స్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో సిఐటియు నాయకులు బి నర్సింలు ప్రైవేట్ స్కూల్ బస్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి బ్రహ్మానంద రెడ్డి రంగస్వామి పి భూషణం ఎస్కే అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు, కార్మికుల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలి




**పెన్ పవర్ పామూరు సెప్టెంబర్ 17**

రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు, కార్మికుల సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి స్థానిక మమ్మీ డాడీ సెంటర్ నందు మంగళవారం డ్రైవర్లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ .. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ప్రభుత్వానికి ఆదాయం కల్పిస్తున్నా రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులు నేటికీ ప్రభుత్వం గుర్తించలేదనీ , రవాణా రంగంలో ప్రభుత్వం విధిస్తున్న భారాలు వెంటనే ఆపాలని. ఈ చలానాలు రద్దు చేయాలని ,అధిక జరిమానాలు ,లేటు భారాలను తగ్గించాలని. జీవో నెంబర్ 21రద్దు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన డ్రైవర్లకు 6000 పెన్షన్ ఇవ్వాలని. ఈ.ఎస్.ఐ,పి.ఎఫ్ ప్రమాద బీమా, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి యూనియన్, ఆటో డ్రైవర్ ఆర్టీవో , పోలీస్ అధికారులతో చర్చలు జరపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ప్రతి డ్రైవర్కు ఇంటి స్థలం,ఇళ్లునిర్మించాలని కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డ్రైవింగ్ టెస్ట్ వాహనాల ఫిట్నెస్ ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదనీ , తక్కువ వడ్డీతో బ్యాంకులు ఆటోలను లోన్లు మంజూరు చేయాలని, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు పై సమస్యల సాధన కోసం పెద్ద ఎత్తున ఉద్యమాల్లోపాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ అల్లభక్షు కే.శంకర జక్రయ్య,మాధవ,సుల్తాన్,ఖాదర్ భాష,నాయభా,కొండయ్య , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 17**

మారెళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పరిమి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం పరామర్శించారు . ఈసందర్భంగ వెంకటేశ్వర్లు మృతికి గల కారణాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటప్పుడే ధైర్యంగా ఉండాలని, ఆ భగవంతుడు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నట్లు చెప్పారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 17**

సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, దేవశిల్పిగా పూజలందుకునే విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో, మండల రెవిన్యూ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. సకల కళలకు, రకరకాల వృత్తులకు ఆద్యుడు, నాగరికతకు మూలపురుషుడు అయిన విశ్వకర్మ జయంతి సందర్భంగా సకల వృత్తి కళాకారులకు విశ్వకర్మ భగవానుని అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలకు శుభం కలగాలని ఆకాక్షించారు. అంతకుముందు ఆశోక్ రెడ్డి కి విశ్వబ్రాహ్మణ సమాఖ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యక పూజ అనంతరం శేషవస్త్రం తో సత్కరించారు రేడియో భావి ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో మహిళలు వేసిన కోలాటం ఆకట్టుకుంది తరువాత బంగారు పెద్ద శ్రీ నివాసాచారి ఆధ్వర్యంలో గాయత్రి విశ్వకర్మ నగరోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ కమిటీ సభ్యులు, పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రపంచదేశాల్లో భారతదేశ ప్రతిష్ట ఇనుమడింప చేసిన ఘనత మోదీజీ దే

## మోదీజీ హయాంలో భారత్ లో విప్లవాత్మక మార్పులు -75 కేజీ ల కేక్ కటచేసి శుభాకాంక్షలు

### ప్రధాని మోడీ జన్మదిన వేదుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల







**గిద్దలూరు పెన్ పవర్ సెప్టెంబర్ 17**

గిద్దలూరు పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేదుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బీజేపీ నాయకులు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి బీజేపీ నాయకులకు తినిపించారు. భారత దేశాన్ని ప్రపంచంలో పటిష్టం చేసిన ఘనత మోడీదే అని దేశాన్ని ఆర్థికంగా, విద్యా, వైద్యం, సాంకేతిక రంగాల్లో ప్రపంచంలో నే అగ్ర స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలోబీజేపీ నాయకులు జేవి నారాయణ, అప్పిశెట్టి ఉదయం శంకర్, దూదేకుల బాదుల్లా, నరాల శ్రీనివాసరెడ్డి, పిడతల రమేష్ రెడ్డి ముప్పురి శ్రీనివాసులు ఖాదర్ వలి కోప్పరపు నాగేశ్వరరావు పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, టీడీపీ నాయకులు దప్పిలి కాశిరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, తదితరులు పాల్గోన్నారు. ఈసందర్బంగా రక్త దానశిభిరం ఏర్పాటు చేశారు పారుశుద్య కార్మికుల కు వస్త్రాల పంపిణీ చేసి సత్కరించారు.

# సినీనటి కిడ్నాప్ సూత్రధారి జగన్‌ను అరెస్టు చేయాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 17**



హాలీవుడ్ సినీ నటి కాదంబరి కిడ్నాప్ కు సూత్రధారి జగన్ ను అరెస్ట్ చేయాలని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం భట్టిప్రోలు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాదంబరి కిడ్నాప్ లో ఐపిఎస్ అధికారులు ఆంజనేయులు, కాంతి రాణా,విశాల్ గున్ని పాత్ర దారులు అని,కిడ్నాప్ సూత్రధారి అయిన పులివెందుల ఎమ్మెల్యే జగన్రెడ్డి ని అరెస్ట్ చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వ్రాసిన లేఖలో వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కిడ్నాప్ ముఠా అందరికీ సత్య శోధన పరీక్షలు చేసి, వాస్తవాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.జగన్ ప్రభుత్వం ఉన్న సమయంలో కొన్ని వేల మంది మహిళలను కిడ్నాప్ చేశారని, వాటి మీద విచారణకు ఆదేశించాలని కోరారు.సినీ నటి కిడ్నాప్ కు కర్త కర్మ క్రియ జగన్ ఒక్కడే న ని శ్రీనివాసరావు పేర్కొన్నారు.సిఎం మహిళలను కిడ్నాప్ చేయించడం ప్రపంచవింత అని శ్రీనివాసరావు తెలిపారు.

# ఆరోగ్య సమాజం స్వచ్చాతా హి సేవతో సాధ్యం



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 17**

అందరు ఆరోగ్య కరమైన వాతవరణంలో జీవించాలంటే,ఆరోగ్య కరమైన సమాజం ఏర్పాడాలంటే స్వచ్చాతా హి సేవతొనే సాధ్యమని డి యల్ పి ఓ బివియన్ సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుభారతదేశం ఆరోగ్యకరంగా మారాలని స్వచ్చా భారత్ మిషన్ ను 2026 వరకు కొనసాగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్చాతా హిభాగిధారి,సంపూర్ణ స్వచ్చుతా,సఫాయి కర్మచారి సుబిక్ష కార్యక్రమాలతో పారిశుధ్యపనులు చేపట్టిందని,తద్వారా గ్రామాలు, పట్టణాలు పరిశుబ్రంగా ఉండి అంటువ్యాధులు రాకుండా ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. ప్రజల సంక్షేమ కొసం ప్రధాని నరేంద్రమోడి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఈ కార్యక్రమ అమలుకొసం శ్రమిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో యస్పై చౌడయ్య,యంఈఓ పి ఆంజేనేయులు,సర్పంచ్ అరుణాబాయి, పంచాయితి కార్యదర్శి ఈదుల రాజశేఖర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు వేస్తున్న పురపాలక సంఘం కమిషనర్

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబరు 17**

జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కావలి పట్టణంలోని అన్ని ప్రభుత్వ, మరియు ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణకు టాబ్లెట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కావలి పట్టణం లోని కొన్ని పాఠశాలల్లో కావలి పురపాలక సంఘం కమిషనర్ జి శ్రావణ్ కుమార్ స్వయంగా పర్యవేక్షించి అక్కడ విద్యార్థులకు మాత్రలు వేసి అవగాహన కల్పించడం జరిగింది.



# ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి

## ఈ.ఒ.ఆర్డి శరత్ బాబు

**పుల్లల చెరువు పెన్ పవర్ సెప్టెంబర్ 17**



స్వచ్చుతా-హి సేవ కార్యక్రమాన్ని పుల్లల చెరువు మండల కేంద్రంలో మంగళవారం గ్రామ సచివాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు ఈ ఒ ఆర్డి శరత్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఈ ఒ ఆర్డి శరత్ బాబు,స్వచ్చుభారత్ మండల్ రిసోర్స్ కో-ఆర్డినేటర్ సామ్యుల్ మాట్లాడుతూ దేశంలో స్వచ్చుభారత్ మిషన్‌ను ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్చుతా హీ సేవ పరిశుభ్రత కార్యక్ర మాలు, అక్టోబర్ 2న స్వచ్చుభారత్ దివస్‌ను నిర్వహిస్తామన్నారు.మండలంలో పటిష్టంగా అమలు చేసేందుకు మండల స్థాయిలో 8 మంది అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. పుల్లల చెరువు మండల వ్యాప్తంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1లోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్చంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా శుభ్రం చేయిస్తా మన్నారు. అక్టోబర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కార్యక్ర మంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయ న్నారు. మొదటగా మండలంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.మండల స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభమ వుతుందని, 17న మానవ హారం 18న మొక్కలు నాటే కార్యక్రమం, 19న స్వచ్చుత హి సేవ కార్యక్రమం గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం, 20న పాఠశాల స్థాయిలో స్వభావ్ స్వచ్చుత-సంస్కార్ స్వచ్చుత గురించి సాంస్కృతిక కార్యక్ర మాలు, 21న క్విజ్, వ్యాసరచన పోటీలు, 22 న ఈ కార్యక్రమ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో అప్లోడ్ చేసి మరింతమందికి అవగాహన కలుగజేయడం, 23న వేస్ట్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహణ, 24న గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం, 25న సఫాయి కార్మికులకు అందు తున్న సేవల గురించి సర్వే చేయడం, 26న సఫాయి మిత్రలకు వైద్య శిబిరాలు నిర్వహించడం, 2వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పుల్లల చెరువు మండల కేంద్రంలో ప్రతీ గ్రామాల వ్యాప్తంగా ప్రతి రోజు పెద్ద ఎత్తున ప్రజలందరి భాగస్వామ్యంతో శ్రమదానం ద్వారా అపరిశుభ్ర ప్రాంతా లను పరిశుభ్రపరచే సంపూర్ణ స్వచ్చుత కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేష్, ఎంపిటిసి రాధాకృష్ణ, స్వచ్చుభారత్ మండల్ రిసోర్స్ కో-ఆర్డినేటర్ సామ్యుల్, టిడిపి నాయకులు గజ్జలు భాస్కర్,కుమారు,అంగన్వాడి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హి సేవా స్వచ్ఛ భారత్ ను ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించాలి....ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు





**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల సెప్టెంబర్ 17**

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ హి సేవా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో భాగంగా కర్లపాలెం మండల కేంద్రంలో మండల పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా ర్యాలీ లో పాల్గొని స్వచ్ఛ హీ సేవా(స్వచ్ఛ భారత్) వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తున్న నల్లమోతువారిపాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు మరియు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను ఇంత పెద్ద ఎత్తున చేపట్టి, అధికారులను ప్రజాప్రతినిధులను మరియు ప్రజలను కూడా స్వచ్ఛ హి సేవా కార్యక్రమాల్లో భాగస్తులను చేయటం శుభ పరిణామం అని కొనియాడారు. ప్రభుత్వాలు, అధికారులు చేపడుతున్న ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వర్తించినప్పుడే గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత్ యొక్క ఉద్దేశ్యం సంపూర్ణమవుతుంది అని తెలియ జేశారు. గ్రామ స్థాయిలో కానీ లేక పట్టణ స్థాయిలలో కానీ ప్రస్తుతం పారిశుద్ధ్యం బాగుంటుంది అంటే అది కేవలం స్వచ్ఛ భారత్ కార్యక్రమాలతోనే సాధ్యం అయింది అని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టి కష్టపడుతున్న గ్రామ స్థాయి, మండల స్థాయి మరియు జిల్లా అదేవిధంగా రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియ జేశారు. అనంతరం పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించి ప్రతిఙ్న చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసిపిట్ల వేణుగోపాల్ రెడ్డి, తాసిల్దార్ వెంకటరత్నం, ఇన్చార్జి ఎంపిడిఓ ఎలీషా బాబు, ఏవో ఫైజుద్దీన్, కర్లపాలెం సర్పంచ్ నక్కా లలిత కుమారి, గణపవరం సర్పంచ్, బుద్దం ఎంపీటీసీ గొర్ల కమల, చింతయ పాలెం ఎంపీటీసీ రాతంశెట్టి లక్ష్మణ, వివిధ గ్రామాల కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల స్వచ్ఛత ప్రతిజ్ఞ

**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 17**

స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛతను అనుసరించి మేము స్వచ్ఛత కొరకు కట్టుబడి ఉంటామని ఆర్టీసీ కార్మికుల చేత డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛహి సేవా పక్షోత్సవాలను ఆర్టీసీ గ్యారేజ్లో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, పరిశుభ్రత అన్నది దైవత్వం తరువాత దైవత్వం అంత గొప్పదని అన్నారు. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం నుంది గాంధీజీ జయంతి వరకు స్వచ్ఛత పక్షోత్సవాలను దేశమంతటా జరుపుకొంటున్నట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకపోవడంతో పాటు ఇతరులు చెత్త వేయడాన్ని అడ్డుకోవాలని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులుగా బస్టాండ్ మరియు గ్యారేజ్ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రయత్నించాలని కార్మికులను కోరారు. ఈ సందర్బంగా డిపో అధికారులు, సిబ్బంది గ్యారేజ్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ ( మెకానికల్ ) యస్కె ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, ఉద్యోగసంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# న్యాయవాదులకు ఆదర్శప్రాయుడు పి.పి రావు మాలకొండ రెడ్డి



**కావలి, పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 17**

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది న్యాయ శాస్త్ర కోవిదులు పద్మభూషణ్ పావని పరమేశ్వరరావు న్యాయవ్యవస్థకు వన్నెతెచ్చిన వ్యక్తి అని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ లో ప్రభుత్వ శాఖ గ్రంధాలయం ఆవరణలో కీర్తిశేషులు పవని పరమేశ్వరరావు ఏడవ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ పవని పరమేశ్వరరావు సుప్రీంకోర్టులో చరిత్రత్మకమైన కేసుల్లో విజయం సాధించి న్యాయ వ్యవస్థకు న్యాయవాదులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు న్యాయ శాస్త్ర కోవిదురుగా రాజ్యాంగ నిపుణులుగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం మొగలిచెర్ల గ్రామంలో జన్మించి నెల్లూరు విఆర్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి న్యాయవాదిగా భారత సుప్రీంకోర్టులో అపారమైన అనుభవంతో చరిత్రత్మకమైన కేసులను గెలిపించారన్నారు. భారత ప్రభుత్వం వారిని లోక్ పాల్ మెంబర్ గా కూడా నియమించడం జరిగింది అని వారు న్యాయవాదులకు ఆదర్శప్రాయంగా న్యాయ వ్యవస్థకు వన్నె తెచ్చే విధంగా పనిచేసి తెలుగువారికి జాతీయ స్థాయిలో గౌరవ ప్రతిష్టలు పెంచిన గొప్ప న్యాయ శాస్త్ర కోవిదులు అని తెలిపారు. యువ న్యాయవాదులు పి పి రావును స్ఫూర్తిగా తీసుకొని న్యాయవ్యవస్థకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సునీత, మరియు విద్యావేత్తలు, దివ్య నాగేశ్వరరావు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**పెన్ పవర్, కంభం సెప్టెంబర్ 17**

కంభం మండలంలోని తురిమెళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఎన్ఆర్ తురిమెల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడుని ఘనంగా సన్మానించారు.ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్న సీహెచ్. భాస్కర్ నాయుడు సేవా భావంతో సామాజిక స్పృహను కలిగిస్తూ అందరి మన్ననలు అందుకున్నారని అందుకే ఆయన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును సొంతం చేసుకున్నారని పలువురు ఉపాధ్యాయులు ప్రశంసించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్లు వెంకటేశ్వర్లు సునీల్ పి.కిషోర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ భాస్కర్ నాయుడు విద్యా సేవలు సమాజానికి స్ఫూర్తిగా నిలిచివుంటాయని ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలనిఅన్నారు. ఈ కార్క్రమంలో సీఆర్పీలు అనురాధ శైలజ రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెంలో లక్ష పలికిన లడ్డు

## ఘనంగా భారి వినాయకుడి నిమజ్జనం



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ సెప్టంబర్ 17**

వినాయక చవితి పండుగ పర్వధినం సందర్భంగా కొలుకుల సెంటర్లోని జాతీయ రహధారిలొ ఏర్పాటుచేసిన భారి వినాయకుడి నిమజ్జనం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పదకొండు రోజులపాటు భక్తులు వివిధ పూజ అలంకరణలతొ,విశేష పూజలు నిర్వహించి పట్టణంలో పండుగ వాతవరణాన్ని నెలకొల్పారు. యర్రగొండపాలెం పట్టణంలో ప్రతి సంవత్సరం భారి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించడం ,సాంప్రదాయక కార్యక్రమాలతొ భక్తులను ఆకట్టుకొవడంలో ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ సాంప్రదాయంగా నిలవడం అభినందనీయం.స్నేహ పూరిత వాతవరణంలో, రాజకీయాలకు అతీతంగా వినాయకుడికి పదకొండురోజులపాటు పూజలునిర్వహించి, సాంస్రృతిక కార్యక్రమాలతొ చేపట్టిన వినాయకచవితి పండుగను ఆనాందోత్సవాల మధ్య నిర్వహించి మంగళవారం పట్టణంలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేసారు.ఈ సందర్భంగా వినాయకుడి చేతిలోని లడ్డును స్దానిక నలందస్కూలు యాజమాన్యం మేకల రామకృష్ణరెడ్డి లక్షరుపాయల పాట పాడి కైవసం చేసుకున్నారు.అలాగే ప్రధాన కలషాన్ని కైపు వెంకటరెడ్డి 95 వేలకు,పెన్ను 2100 కు పేరం రమణారెడ్డి,పుస్తకాలు 4 వేలకు నక్కవెంకటేశ్వర్లు,చిన్నలడ్డు కందూరిప్రసాద్ 2300,యాపిల్ లగడపాటి ఆదిలక్ష్మి1200 ,వేలం పాటలలో భక్తులు పాడి వినాయకుడి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం గ్రామంలో కోలాట,సాంస్కృతాక కార్యక్రమాలు నిర్వహించారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

-మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు



**పొన్నూరు: పెన్ పవర్ సెప్టెంబర్ 17**

పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలోని 31 వార్డులలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలందరూ చెత్తను రోడ్లపై పారవేయకుండా పారిశుద్ధ కార్మికులకు అందించాలని తెలిపారు. అందరి భాగస్వామ్యంతోనే పొన్నూరు పట్టణంలో స్వచ్ఛత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పరిసరాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సహాయం



**వలేటివారిపాలెం పెన్ పవర్ సెప్టెంబర్ 17**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం అంకభూపాలపురం గ్రామానికి చెందిన బక్కమంతుల మురళి కుమార్తె నిత్య వరద బాధితులకు సహాయార్థంగా రూ.724 రూపాయలు స్కూల్ టీచర్ రమేష్ కి అందజేశారు. ఈ సందర్భంగా టీచర్ రమేష్ మాట్లాడుతూ చదువుకునే వయసులో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, ఇతరులు సహాయం చేయాలనే ఆలోచనలు నిత్యాకు రావడం అభినందించదగ్గ విషయం అన్నారు.

## పొదిలిలో రవాణా రంగ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



**పొదిలి, పెన్ పవర్ సెప్టెంబర్ 17**

రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేయాలని, పొదిలి పట్టణంలో రవాణా రంగ కార్మికుల సౌకర్యార్థం పర్మినెంట్ స్టాండ్ ఏర్పాటు చేయాలని సిపిఎం, సిఐటియు నాయకులు ఎం రమేష్ కోరారు పొదిలిలో మంగళవారం నాడు రవాణా రంగ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు పొదిలి పట్టణంలో పర్మినెంట్ స్టాండ్ లేకపోవడం వల్ల ప్రైవేటు వాహనాలు నిలిపేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు అలాగే ప్రైవేటు వాహనాలపై అన్ని రకాల రుసుములు 25 శాతానికి పైగా పెంచడం వల్ల రవాణా రంగా కార్మికులు ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు ప్రభుత్వం స్పందించి రవాణా రంగ కార్మికుల సంక్షేమానికి గట్టి కృషి చేయాలని రమేష్ కోరారు అనంతరం మండల తహసిల్దార్ ఎంబి కృష్ణారెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎద్దు నగేష్, సుబ్బయ్య, ఏ రాము, సామెల్, వెంకట్రావు, శివ, ప్రసాద్, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 17**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మండల తెలుగు యువత అధ్యక్షుడు ఏనుగంటి నాగేంద్ర బాబు ని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం పరామర్శించారు . ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో మోటార్ సైకిళ్ళ మీద వెళ్ళేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోగ్యం కుదుటపడే వరకు రెస్ట్ తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట మండల తేదేపా నాయకులు పాల్గొన్నారు.

### అల్లినగరం ఎంవీఎస్ అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆధ్వర్యంలో

# స్వచ్ఛత హైసేవ కార్యక్రమం నిర్వహణ

**పరిసరాల పరిశుభ్రతతో**
**మహాత్మా గాంధీ కల సహకారం.**
**నరేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో**
**స్వచ్ఛతా హైసేవ కార్యక్రమం.**
**పాఠశాల ఆవరణను శుభ్రపరచిన విద్యార్థులు.**
**గ్రామంలో ర్యాలీ, సచివాలయంలో మానవహారం ఏర్పాటు**
**వ్యక్తిగత శుభ్రత ,పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నినాదాలు.**





**కొమరోలు పెన్ పవర్ సెప్టెంబర్ 17**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛతా హైసేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కొమరోలు మండలం అల్లినగరంలో గల మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు పరిసరాలను శుభ్రం చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో స్వచ్ఛతా హై సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల పరిసర ప్రాంతాల్ని శుభ్రపరచారు .పాఠశాల నుంచి గ్రామం వరకు ర్యాలీ నిర్వహించి గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేశారు. అనంతరం గ్రామ సచివాలయంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. హెడ్మాస్టర్ గురుస్వామి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ కేవలం రాజకీయ నాయకునిగా దేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టడానికి కీలక పాత్ర పోషించిన నేతగా పేరు ప్రఖ్యాతలు పొందారున్నారు. అంతేగాక మహాత్మా గాంధీ స్వచ్ఛమైన భారతదేశాన్ని చూడాలని లక్ష్యంతో పరిసర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఆయన కన్న కలలు సహకారం చేయాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. కావున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు. ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా గుర్తించి వారానికి రెండు గంటలు సంవత్సరానికి 100 గంటల పాటు శ్రమదానం చేసి స్వచ్ఛంద ప్రదేశ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు .ఆ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి నారాయణ ,కోటేశ్వరరావు, చంద్రమోహన్, గురువయ్య శివరాం ,సుజాత ,సిబ్బంది బాలాజీ, రసూల్ బీ తో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది ,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**కావలి పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 17**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పుష్కరించుకొని భారతీయ జనతా పార్టీ పట్టణా ఆధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్టు బోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ రామ జన్మభూమిలో రామ మందిర నిర్మాణం, ద్వారకాలో స్కై డైవ్, లక్షద్వీప్‌ని ప్రపంచ పర్యాటక కేంద్రంగా చేయడం. జి20 సదస్సులను విజయవంతంగా నిర్వహించడం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని శాంతింప చేసే ప్రయత్నం. మోడీ సాధించిన అపూర్వ విజయాల్లో ఇవి కొన్ని మాత్రమే అన్నారు. అవిశ్రాంతమైన కృషి పట్టుదల దూర దృష్టితో దేశ ప్రజల జీవితాల్లో పలు మార్పులను తీసుకొచ్చారని తెలిపారు. ప్రజా సంక్షేమంపై దృఢ సంకల్పంతో అసాధ్యమైన ఎన్నింటినో సుసాధ్యం చేసి పేదల సంక్షేమంలో సరికొత్త అద్భుతాలు సృష్టించారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆరోగ్యంగా , దీర్ఘాయుష్షుతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పేషంట్లకు, బాలింతలకు పోషక ఆహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్ల పల్లి భరత్ కుమార్,అంచిపాక కమల, పరుసు వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ నాయుడు, మంద కిరణ్ కుమార్, కూరాకుల సవీంద్ర,కోడూరు మురళి కృష్ణ, బోగోలు మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు స్వచ్ఛంద సంస్థల చేయూత మరువలేనిది



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 17**

కృష్ణానది పరివాహక లంక గ్రామాలలో వరద బాధితులకు మంగళవారం జువ్వ లపాలెం లో డి.బి.ఆర్.సి సంస్థ ద్వారా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చేతుల మీదుగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఐదు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు,ఐదు కేజీల గోధుమపిండి, ఒక కేజీ వంటనూనె, పది రకాల వస్తువులను వరద బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద బాబు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలకు కొల్లూరు, భట్టిప్రోలు మండలాలు పూర్తిగా నీట మునిగి తీరని నష్టం వాటిల్లిందన్నారు. గతంలో ఇలాంటి వరదలు ఎప్పుడు చూడలేదని,11 లక్షల 50వేల క్యూసెక్కులు వరదరావడం చరిత్రలో మొదటిసారన్నారు. ప్రభుత్వం ముందుగా హెచ్చరించి అప్రమత్తంగా ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఈ వరదలు చూసి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కష్టకాలంలో ఆదుకోవటానికి ముందుకొచ్చి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ద్వారా నిత్యవసరాలు పంపిణీ చేయడం అభినందనీయం మ న్నారు.సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు వేములపల్లి రవికిరణ్, మైనేని మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం.. ఆరోగ్యంగా ఉందాం







**పీసీపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 17**

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం భారీ ర్యాలీ జరిగింది. స్థానిక మండలంలోని పెద్ద చెర్లోపల్లి గ్రామంలో ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అందరితో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజలు తమ తమ ఇళ్ళను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే, ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలన్నారు. స్వచ్ఛభారత్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా అక్టోబర్ రెండు వరకు వార్డులు, పల్లెల్లో ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా పారిశుధ్యం పై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకునేలా అ ప్రజా ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నిజాలను నిర్భయంగా రాసేవారే నిజమైన విలేకరులు

పలమనేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మునిరత్నం




**పలమనేరు సెప్టెంబరు 17,(పెన్ పవర్):**

నిజాలను నిర్భయంగా రాసేవారే అసలైన విలేకరులని పలమనేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మునిరత్నం తెలిపారు. పలమనేరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందున్న ప్రెస్ క్లబ్ నందు మంగళవారం ప్రెస్ క్లబ్ కు సంబంధించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మునిరత్నం మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చేసి సమస్యను పరిష్కరించినప్పుడే విలేకరులకు తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. ప్రజలకు అధికారులకు మధ్య వారధిగానిలిచే ఒకే ఒక వ్యక్తి జర్నలిస్టు మాత్రమే అని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రజలకు తెలపకూడదని, నిజాలను నిర్భయంగా వెలికితీయడానికి ప్రయత్నించాలని,ఈ సందర్భంగా విలేకరులకు తెలియజేశారు. నిజాలను వెలికితీసే క్రమంలో జర్నలిస్టుల పైనే తప్పుడు ప్రచారాలు కూడా జరుగుతాయని దీనికి ఎవరు కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి కంగుంది శివకుమార్,ఉప కార్యదర్శి గజేంద్ర భూపతి,ట్రెజరర్ సుబ్రమణ్యం,పూల మోహన్,సురేష్ బాబు, రాయుడు,నౌషద్ భాషా,షాహిన, జయచంద్ర,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార మా సోత్సవములు






**దొనకొండ సెప్టెంబర్ 17 పెన్ పవర్**

మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్. సుభాషిని ఆధ్వర్యంలో పౌష్టికాహార మా సోత్సవములో భాగంగా గర్భిణీలకు తల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు రక్తహీనతకు గురికాకుండా ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, ఉలవలు, బొబ్బర్లు తో ఆహార పదార్థాలను తయారు చేసుకుని తీసుకోవాలని, వాటిలో మంచి పోషిక విలువలు ఉంటాయని అన్నారు. తదుపరి గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాక్టివ్ సూపర్వైజర్ కె ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ పద్మ, ఎన్ రమణమ్మ ఆశయాలు గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

**బేతాలపురం అంగన్వాడి కేంద్రంలో......**

మండల కేంద్రంలోని బేతాలపురం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాస ఉత్సవములు ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ సూపర్వైజర్ విన్యాసం ఆధ్వర్యంలో గర్భిణీలకు తల్లులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు కూరగాయలు గుడ్లు, పాలు ప్రతిరోజు ఆహారంలో ఉండే విధంగా తీసుకోవాలని తెలిపారు. గర్భిణీలకు బాలింతలకు తగు సూచనలు సలహాలు అందించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని అన్నారు. గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. తదనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లీలాబాయి, ఎం ఎల్ హెచ్ పి రూతు, ఆశ వర్కర్ నాగేంద్రమ్మ, అంగన్వాడీ కార్యకర్త ఏ . జయమణి, జే నిర్మల, ఆయా పద్మ భాయ్ గర్భిణీలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# సమస్యల నిలయం చిలకలూరిపేట ఆర్టీసీ డిపో

**నిర్వహణ లోపం..ప్రయాణికులకు శాపం**
**గుంటూరు విజయవాడ వెళ్ళాలంటే గంటల తరబడి వేచి ఉండ వలసిందే..**
**బస్టాండ్ దుకాణాల్లో ప్రయాణికుల నిలువుదోపిడి..**











**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

నిత్యం వేలాది మంది ప్రయణించే చిలకలూరిపేట ఆర్టీసీ నిర్వహణ లోపం ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. చిలకలూరిపేట జాతీయరహదారిపై ఉండటంతో నిత్యం వేలాది బస్సులు ప్రయణిస్తుంటాయి. తిరుపతి, చెన్నై, విజయవాడ, బెంగుళూరు తదితర ప్రాంతాలకు సెంటర్ పాయింట్‌గా ఉంటూ ప్రయాణికులకు ఎన్నో సేవలందిస్తోంది. అలాంటి ప్రాంగణాన్ని ప్రస్తుతం సౌకర్యాల లేమి వేధిస్తోంది. ఇక్కడ ఆర్టీసీ పరంగా పురోభివృద్ధి కరువైంది. చిలకలూరిపేట ప్రాంత ప్రజలకే కాకుండా ప్రధాన రూట్లతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో అసౌకర్యాల మధ్యనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

**వేధిస్తున్న వసతుల కొరత....**

బస్టాండ్ ప్రాంగణం అంతా గోతుల మయంగా మారింది. చిన్న పాటి జల్లులు కురిసినా బస్టాండ్ ప్రాంగణం మంతా చిన్నచెరువులా మారుతుంది. ఇవే గోతులల్లో నీరు చేరి అన్ని కాలాల్లో నిల్వ ఉండి ప్రమాదకరంగా మారుతుంటాయి. బస్టాండ్ ప్రాంగణంలో బస్సులు రాకపోకలు కొనసాగించే రహదారులు ఆనవాళ్ళు కోల్పోయాయి. ఎవరైనా ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండాలంటే కనీసం కూర్చేనే కుర్చీలు సరిపడ ఉండవు. ఫ్యాన్లు పనిచేయవు. ఏ బస్సు ఏ ఫ్లాట్ ఫారం మీద అగుతుందో నిర్లక్షరాస్యులకు తెలియజేసే ఎనోన్స్‌మెంట్ ఉండదు. ఇదిలా ఉంటే సిబ్బంది కొరత కూడా వేధిస్తున్నట్లు తెలుస్తుంది. అత్యధిక మంది గుంటూరు, విజయవాడకు ప్రయణిస్తుంటారు. ఇందుకు తగ్గట్లు గతంలో బస్సులు అందుబాటులో ఉండేవి.

**కారణాలు ఏమిటో తెలియదు గానీ ఆ బస్సులు ఏమయ్యాయో**

తెలియటం లేదు దీంతో గుంటూరు విజయవాడ వెళ్ళాలంటే ఒంగోలు వైపు నుంచి వచ్చే బస్సుల కోసం గంటల తరబడి వేచి ఉండవలసి వస్తుంది. బస్‌స్టేషన్‌లో ఎవరైనా ప్రయాణికుడు గొంతు తడుపుకుందామని ప్రయత్నిస్తే అధిక రేట్లకు దుకాణాల్లో దొరికే మంచినీళ్ల బాటిళ్లు కొనుగోలు చేయాల్సిందే. గతంలో అసిస్ట్ లాంటి స్వచ్ఛంధ సంస్థలు ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు ఇక్కడ పనిచేయవు. వారంలోనే మరమత్తులకు గురయ్యేలా ప్రత్యేక వ్యక్తులు వీటిని నిలిపివేస్తుంటారు. ఉచిత నీరు అందితే తమ బాటిళ్లు కొనరని ఇలా చేస్తుంటారని చెబుతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో స్వచ్ఛంధ సంస్థ ప్రయాణికుల కోసం లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన టాయిలెట్లుకు నీటి వసతి కల్పించకపోవడంతో ప్రారంభానికి ముందే అవి శిధిలావస్తకు చేరాయి.

**ప్రయాణికుల నిలువుదోపిడి...**

బస్టాండ్ ప్రాంగణంలో అడుగుపెట్టిన ప్రయాణికులు నిలువుదోపిడికి గురవౌతుంటారు. బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తినుబండారాలు, మంచినీళ్ల బాటిళ్లు, శీతల పానియాలు అధిక రేట్లకు అమ్ముతుంటారు. అధిక ధర చెల్లించి కొనుగోలు చేసినా అవి బ్రాండెడ్‌వి కాకపోవడం, నకిలీ పేర్లతో ఉండటంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక ప్రయాణికులు వెళ్లిపోతుంటారు. అమ్మకాలు జరిపే ప్రతి వస్తువుపై ఎమ్మార్పీ, కాలపరిమితి తదితర అంశాలు తప్పనిసరిగా ఉండాలి. కాని ఇక్కడి దుకాణాల్లో ఇవేమి కనబడవు. ఎవరైనా తనిఖీలకు వచ్చే సమయంలో మాత్రమే ఇవి బయట పెడుతుంటారు. ఇక నైనా అధికారులు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని, తనిఖీలు నిర్వహించాలని, కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## పాఠశాల విద్యార్థులకు బొలిశెట్టి వితరణ



**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 17:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున రావు ఉన్నత పాఠశాలకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు బి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో మంగళవారం లంక గ్రామాలైన పెదలంక, పెసర్లంక,చింత మోటు గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు గల 60 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు,స్టేషనరీ అందించడమైనది.ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముంపు గ్రామాలకు చెందిన ఈ పాఠశాల విద్యార్థులకు సహకారం అందించడం ఉపాధ్యాయునిగా ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం ముందు నంబూరు నాగభూషణరావు, పసుపులేటి శివరామ ప్రసాద్,శనగపల్లి శ్రీనివాస ప్రసాద్ గుప్తా, కల్లేపల్లి నాగ వెంకట శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ సురేష్ కుమార్,పి శేఖర్ బాబు, శ్రీనివాసరావు,వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లజిల్లా ఉత్తమ హెచ్.ఎం. అవార్డు గ్రహీత భవనం బద్రి రెడ్డి కి ఘన సన్మానం





**చీరాల, సెప్టెంబర్ 17,పెన్ పవర్**

చీరాల పట్టణంలోని వాకింగ్ మిత్రుల ఆధ్వర్యంలో, 2024 సంవత్సరానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరో జైన ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా, బాపట్ల జిల్లా విద్యా శాఖ వారిచే, ఉత్తమ హెచ్.ఎం.అవార్డుతో సత్కరిం చబడిన బద్రి రెడ్డి ని, ఘనంగా సన్మానించారు. ఉత్తమ హెచ్. ఎం. గా సత్కారం పొందిన సందర్భంగా, అవార్డు గ్రహీత బద్రి రెడ్డి ని అభినందించి, చీరాల ఎం.జి.సి. మార్కెట్ ప్రాంగణంలోని, నేరెళ్ల సత్యం ఆఫీస్ నందు, కొత్త పేట ప్రధా నోపాధ్యాయులు గుమ్మా శ్రీని వాసరావు, కడవకుదురు ప్రధా నోపాధ్యాయులు కుర్రా రామా రావు లు పాల్గొని, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వాకింగ్ మిత్రులు కృష్ణ మూర్తి, దండా నారాయణరావు, నేరెళ్ల సత్యం, లక్ష్మయ్య, చంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివప్రసాద్, సతీ ష్, కొత్త శ్రీనివాస్, రుషి, శీరామ్ శ్రీనివాస్, మీర్ జాన్,సీతారామ రాజు, కుర్రా శ్రీనివాస్, జె. వెంక టేశ్వర్లు, సురేష్, కోటి మస్తాన్ తదితర ఆయా రంగాల ప్రము ఖులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ప్రారంభించిన...చైర్మన్ షేక్ రఫానీ







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

స్థానిక పురపాలక సంఘం నందు మునిసిపల్ కమీషనర్ సి. హెచ్ గోవిందా రావు ఆధ్వర్యంలో ది.17.09.2024న స్వచ్ఛత హి సేవ - 2024 కార్యక్రమము లో భాగముగా మొదటి రోజున స్వచ్ఛత హి సేవ అవగాహన ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రారంభించడము జరిగినది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథి గా పురపాలక సంఘ మునిసిపల్ చైర్మన్ షేక్. రఫాని పాల్గొనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ గోవిందరావు మాట్లాడుతూ పరిశుభ్రత తోనే ఆరోగ్యకరమైన వాతావరణం సాధ్యమవుతుందని అన్నారు.పట్టణంలోని 38 వార్డులలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలందరూ చెత్తను రోడ్లపై పారవేయకుండా పారిశుద్ధ కార్మికులకు అందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతోనే చిలకలూరిపేట పట్టణంలో స్వచ్ఛత సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమము లో వార్డు మెంబర్లు,శానిటరీ ఇన్స్పెక్టర్ లు రమణ రావు, ఇస్మాయిల్, శ్రీనివాసరావు.మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం...

**గ్రామసభలతో వరల్డ్ రికార్డ్స్ సాధించిన ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్...**
**పల్లెల ప్రగతికి బాటలు వేస్తున్న పవన్ కళ్యాణ్...**
**జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల లోపు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారని, గ్రామాల ఆర్థిక పరిపుష్టికి, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ ఆగస్టు 23న స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి,. రూ.4500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారని పేర్కొన్నారు. . ఒకేరోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతిపెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తూ వరల్డ్ రికార్డ్స్ యూనియన్ తమ రికార్డుల్లో నమోదు చేసిందన్నారు. పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యమన్న విషయాన్ని నమ్మి పవన్‌కళ్యాణ్ ఈ దిశగా అడుగులు వేస్తున్నారని, రానున్న రోజుల్లో గ్రామాల స్వరూపం మారిపోనున్నదని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం...**

గతంలో వైసీపీ పాలనలో పంచాయతీలకు అరకొర నిధులు.. ఆపై మొక్కుబడి సమావేశాలు.. ఏటా జరిగే తంతని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాన్ తనదైన శైలిలో పంచాయతీ అభివృద్ధిపై దృష్టిసారించారని వివరించారు. . గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని నమ్మిన ఆయన.. ఈ దిశగా సమర్థుడైన అధికారి కోసం అన్వేషించారని,. కేరళలో పనిచేస్తున్న చిలకలూరిపేట వ్యాస్తవ్యుడు, తెలుగు ఐఏఎస్ అధికారి కృష్ణతేజను ఏరికోరి ఎంచుకున్నారని గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా పంచాయతీ సమావేశాలు, గ్రామ సభలు ఏయే రాష్ట్రంలో ఏ విధంగా జరుగుతున్నాయో అధ్యయనం చేసిన కృష్ణతేజ. మొదట ఉపాధి హామీ పథకంద్వారా చేపట్టే గ్రామసభలపై దృష్టి సారించారని వెల్లడించారు.

**గ్రామ స్వరాజ్యం పవన్ కళ్యాణ్‌తోనే సాధ్యం.**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పంచాయతీల్లో పనులు నిర్వహించాలంటే కచ్చితంగా గ్రామసభల ద్వారా పనులు ఆమోదిస్తూ తీర్మానాలు చేయాల్సి ఉంటుందన్నారు. . ఈ క్రమంలో ఉపముఖ్యమంత్రి ముందుగా ఉపాధి పనులకు సంబంధించి గ్రామ సభలను రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించాలని నిర్ణయించి,. ఈ గ్రామ సభలను ఒక ఉద్యమం లాగా నిర్వహించారని పేర్కొన్నారు. . సాక్షాత్తు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభల్లో పాల్గొని గ్రామసభల ప్రత్యేకతను చాటారని కొనియాడారు. ఈ క్రమంలో 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు సభలు నిర్వహించడం ద్వారా వరల్డ్‌రికార్డు సాధించారన్నారు. రానున్న రోజుల్లో పల్లెల స్వరూపం మారనుందని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కల పవన్ కళ్యాణ్‌తోనేసాధ్యమౌతుందన్నారు.

## ప్రజల సంక్షేమం, అభివృద్ధి నా భాధ్యత అంటున్న గొట్టిపాటి లక్ష్మి...బాసటగా లోకేష్ వ్యాఖ్యలు...



**దర్శి, సెప్టెంబర్ 17 పెన్ పవర్**

మన ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరేందుకు మీరు వారదులు గా పని చేయాలని దర్శి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి కి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉద్ఘటన. రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మంగళవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వందరోజుల మన ప్రభుత్వ పాలనపై యువనేత లోకేష్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి కొనియాడారు. అదేవిధంగా మన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని కూడా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ మనది అభివృద్ధి బాట, వైసీపీ విధ్వంశాల బాట అందుకే మీరు కూడా ప్రజాసేవలో ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రభుత్వ పథకాలను అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించాలని నారా లోకేష్ లక్ష్మికి తెలిపారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వపరంగా అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**వేమూరు(భట్టిప్రోలు) పెన్ పవర్ సెప్టెంబర్17**

భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేకును కట్ చేసి,ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్ధన్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడో పర్యాయం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా వైద్య బీమాను అందించడం జరిగిందని గుర్తు చేశారు,ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం వికసిత భారత్ గా వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడికొండ సాంబశివరావు,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి యల్లమాటి దాసు, రాంబాబు,వైద్యులు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 6432 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**మెడికల్ ఆఫీసర్ మారుతీరావు**






**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 17:**

మండలంలోని 6432 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగినదని స్థానిక మెడికల్ ఆఫీసర్ మారుతీరావు అన్నారు. మండలంలో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాల యందు జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమం విజయవంతం గా జరిగినదని డాక్టర్ మారుతీరావు తెలిపారు. మొత్తం 6432 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం ద్వారా 98 శాతం పంపిణీ చేసినట్టు అయినదని ఆయన అన్నారు. మంగళవారం స్కూల్స్ మరియు అంగన్వాడి కేంద్రంలకు హాజరు కాని వారికి, సెప్టెంబర్ నెల 25వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ మారుతీరావు నిరంతరం పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్ రావు, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, ఆశా కార్యకర్తలు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజమే ప్రధాన మంత్రి లక్ష్యం

**చీరాల, బాపట్ల ఎమ్మెల్యేలు కొండయ్య, నరేంద్రవర్మ**




**చీరాల/బాపట్ల, సెప్టెంబర్ 17, పెన్ పవర్**

పేదరికం లేని స మాజమే ప్రధాన మంత్రి లక్ష్య మని,చీరాల, బాపట్ల ఎమ్మెల్యే లు మద్దులూరి మాల కొండ య్య, వేగేశన నరేంద్ర వర్మ రాజు లు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా, నిర్మించిన నూతన గృహాలకి, ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు,ఎమ్మె ల్యే లు మద్దులూరి మాలకొం డయ్య, నరేంద్ర వర్మ లు అంద జేశారు. అనంతరం నిర్మించిన నూతన గృహాలకు తాళాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, పేదరికం లేని సమాజా న్ని ఏర్పాటుచేయడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలని, అలాగే ప్రతి ఒక్కరికి గూడు ఉండాలనే లక్ష్యంతో, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పి.ఎం.ఎ.వై)2.0 పథకాన్ని ప్రారం భించారన్నారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

## విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే సంఘలక్ష్యం

**సంఘ రాష్ట్ర అధ్యక్షుడు గొౖరెపాటి ప్రభాకర్ విశ్వకర్మ**




**చీరాల, సెప్టెంబర్ 17,పెన్ పవర్**

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం గా, వారి అభ్యున్నతియే ధ్యే యంగా, సంఘం కృషి చేస్తుం దని, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొౖరెపాటి ప్ర భాకర్ విశ్వకర్మ స్పష్టం చేశారు. విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో, చీరా లలో విశ్వకర్మ జయంతి వేడు కల సందర్భంగా, చీరాల పేరా ల పట్టణ విశ్వబ్రాహ్మణ సం ఘం కమ్యూనిటి హాల్ నందు, విశ్వకర్మ విగ్రహానికి, పూలమా లలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యంత ఘ నంగా విశ్వకర్మ జయంతి వేడు కలను నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసా దాలు అందజేశారు. కార్యక్ర మంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొ ౖరెపాటి ప్రభాకర్ విశ్వకర్మ, బా పట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సం ఘం అధ్యక్షుడు కదలి జగదీష్ కుమార్, చీరాల నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షే మ సంఘం అధ్యక్షులు వంగి పురపు శివ నాగేశ్వరరావు, ఉ ద్యోగుల సంక్షేమ సంఘం గౌర వ అధ్యక్షులు ఫణిదపు శివాం జనేయ ప్రసాద్, కోశాధికారి మంగళగిరి పిచ్చయాచార్యు లు, చీరాల పేరాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్య దర్శి ఇంకొల్లు వీరభద్రుడు, సం ఘం సలహాదారులు మణికేశ్వ రం మధు, వడ్రంగుల సంఘం నాయకులు గుంటముక్కల బ్ర హ్మం, వంగిపురపు తిరుమలే శ్వరరావు తదితరులు పాల్గొ న్నారు.

## కావలి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పుల్లూరు శ్రీధర్

**కావలి : పెన్ పవర్ న్యూస్ సెప్టెంబర్ 17**



కావలి నూతనంగా డీఎస్పీగా పుల్లూరు శ్రీధర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించరూ ఈయన గతంలో కడప జిల్లాలో ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి ప్రమోషన్ పై కర్నూలు జిల్లాలో సీఐగా బాధ్యతలు నిర్వహించి తర్వాత అన్నమయ్య జిల్లా రాయచోటిలో డిఎస్పీగా బాధ్యతలు నిర్వహించి రాయచోటి ప్రజల మన్ననలను పొంది అధికారుల దగ్గర నిజాయితీ పోలీస్ ఆఫీసర్ గా గుర్తింపు పొందారు తర్వాత నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ లో మరియు ప్రకాశం జిల్లా ఎస్సీ ఎస్టీ సెల్ లో విధులు నిర్వహించి నెల్లూరు సిసిఎస్ లో బాధ్యతగా విధులు నిర్వహించి పై అధికారుల వద్ద మరియు ప్రజల వద్ద ప్రతి ఒక్కరికి న్యాయపరంగా విధులు నిర్వహించి అందరి మన్నలు పొంది శభాష్ శ్రీధర్ అనిపించుకున్న మన పుల్లూరు శ్రీధర్ ఈరోజు మన కావలిలో డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించరూ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలిలో గంజాయి మరియు ట్రాఫిక్ మీద అలాగే పెండింగ్ కేసులు మీద దృష్టి సాధిస్తానని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని పోలీసుగా తమ వంతు బాధ్యత గా పై ఉన్నత అధికారులు సూచనలు,సలహాలు పాటించి ఎల్లవేళలా కావలి డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి తమ వంతు సేవలందిస్తానని తెలిపారు.

## పలమనేరులో ఘనంగా స్వచ్ఛత స్వచ్ఛత హై సేవ

**విద్యార్థులు, ఉద్యోగులతో కలిసి మానవహారం**






**పలమనేరు సెప్టెంబరు 17,(పెన్ పవర్):**

పలమనేరు పట్టణం నందు మంగళవారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హై సేవ 2024 కార్యక్రమములో భాగంగా పలమనేరు పురపాలక సంఘము నందు కమీషనర్ రమణారెడ్డి ఆధ్వర్యములో మునిసిపల్ ఆఫీస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ తో బాటు వార్డు కౌన్సిలర్లు, పాఠశాల విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు,మెప్మా ఉద్యోగులు,పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు,ఎన్.జి.ఓ సభ్యులు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్.టి.సి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో ..:** పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజరు స్వామి ఆధ్వర్యంలో "స్వచ్ఛతే సేవ పక్షోత్సవాలను " పురస్కరించుకుని ప్రత్యేక సమావేశం జరిగినది.ఇందులో ఈ నెల17 నుండి అక్టోబరు 02వ తేదీ వరకు ఈ పక్షోత్సవాలు జరుగుతాయని , స్వచ్ఛత యొక్క ఆవశ్యకత తెలియజేస్తూ డిపో సిబ్బంది దగ్గర స్వచ్ఛతే సేవ ప్రతిజ్ఞను ఆయన చేయించారు.

# స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**భట్టిప్రోలు,పెన్ పవర్ సెప్టెంబర్ 17:**

అధికారులు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు అందరి భాగస్వామ్యంతో గౌరవ ప్రధానమంత్రి ఆకాంక్ష మేరకు స్వచ్ఛభారత్ దిశగా నిర్వహించబడుతున్న స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ డి.వి.లలిత కుమారి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయము నందు అన్ని గ్రామాల సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు, అందరు పంచాయతీ కార్యదర్శులకు,ఇతర సచివాలయ సిబ్బందికి, వైద్య సిబ్బందికి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత మరియు స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ డి.వి.లలిత కుమారి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకి ఒక ప్రత్యేక కార్యక్రమం చొప్పున నిర్వహించి అక్టోబర్ 2 నాటికి ఆయా గ్రామపంచాయతీలు స్వచ్ఛత గ్రామాలుగా రూపొందేలా చూడాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని కోరారు. జడ్పిటిసి టి.ఉదయ భాస్కరి మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడి మరియు వైద్య సిబ్బంది




ఈ కార్యక్రమం పట్ల బాధ్యత వహించి గ్రామంలోని గృహస్థాయిలో మహిళలకు పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ఎంపీడీవో జి.చంద్రశేఖర రావు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం జరిగే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఫోటోలను మరియు సమాచారాన్ని సంబంధిత




వెబ్సైట్ నందు ఎప్పటికప్పుడు పొందుపరచాలని పీ యస్ లను,డిజిటల్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులు,ఎంపీడీవో జి.చంద్రశేఖర రావు, ఈవోపిఆర్డి టి.ఊహారాణి,ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఎన్.శివకృష్ణ,ఏపీఎం జి శ్రీమన్నారాయణ, ఏపీవో శివ పార్వతి,ఎంఈఓ నీలం దేవరాజ్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఫజిరున్నీసా,జె వెంకట రమణమ్మ,అందరు పంచాయతీ కార్యదర్శులు,ఇతర సచివాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలోఘనంగా నులిపురుగుల దినోత్సవం



**పలమనేరు సెప్టెంబరు 17(పెన్ పవర్)**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మంగళవారం పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని బాలుర ఉన్నతపాఠశాల నందు ఆల్బెండజోల్ మాత్రలను మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా పిల్లలకు మింగించడం జరిగినది.ఈ మాత్రలను ప్రతి ఆరు నెలలకి ఒకసారి 400 ఎంజి తీసుకోవడం వలన కడుపులోని నులిపురుగులు నశిస్తాయన్నారు.మనం తీసుకున్న పౌష్టిక ఆహారము చిన్న ప్రేగుల ద్వారా శరీరభాగాలకి పోషణ ద్వారా సమ భాగంగా అందించడం జరుగుతుంది.అప్పుడు పిల్లలు పౌష్టికముగా తయారై అన్ని రంగాలలో ముందు ఉండి ముఖ్యంగా చదువులో చురుకుదనముగా ఉంటారు.ఈ నులిపురుగులను తొలి దశలోనే మన శరీరంలో ప్రవేశించకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉండాలి. భోజనానికి ముందు మలవిసర్జన తరువాత సబ్బుతో చేతులను ఆరు పద్ధతులతో శుభ్రం చేసుకోవాలి. మరియు కాళ్ళకి చెప్పులు ధరించి మట్టిలో నడవాలి. అలాగే మనము వాడే ఆకుకూరలు కూరగాయలు పండ్లు మొదలైనవి తప్పనిసరిగా వేడి నీటిలో శుభ్రం చేసిన తర్వాతనే వాటిని వండుకునేటట్లుగా చూడాలి.ఈ విధముగా చేయడం వలన మన కడుపులోకి నులిపురుగులు ప్రవేశించకుండా ఉంటాయి.ఈ మాత్రలను ఆరు నెలలకు ఒకసారి వైద్య ఆరోగ్యశాఖ అందించడం జరుగుతుంది. తప్పకుండా సంవత్సరమునకు రెండుసార్లు ఈమాత్రలను వాడాలని అన్నారు.పాఠశాలకు రాని పిల్లలకు మాఫింగ్ డే 25వ తేదీ తర్వాత ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని భోజనం చేసిన తర్వాత మాత్రలను చప్పరించుకుని గానీ లేక నమిలిగాని తినవచ్చునని పిల్లలకు తెలిపి వారిచే ఈమాత్రలను తినిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో బాటు స్థానిక యుపిఎస్సి పాతపేట వైద్యాధికారి డాక్టర్ ఆశా,సబ్ యూనిట్ అధికారి జయశంకర్,మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్, మరియు ఏఎన్ఎం సుజాత, ఆశాలు భార్గవి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే మద్యం దుకాణాలు నడపాలి....

**మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి : చెరుకుపల్లి నిర్మల**


**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**



రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ నుంచి నూతన మద్యం పాలసీని ప్రకటిస్తున్నట్లు అందుకోసం ఈనెల 17న మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నా నేపథ్యంలో ప్రభుత్వమే మద్యం దువానాలు నడపాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల అన్నారు.ఒక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ లైసెన్సు విధానంలో ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సు ఫీజుల ద్వారా ప్రభుత్వానికి 2000 కోట్లు ఆదాయం వస్తున్నట్లు కథనాలు వస్తున్నాయని, మద్యం పాలసీని రూపొందించడంలో ప్రభుత్వ లక్ష్యం ఏమిటో స్పష్టంగా ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం విక్రయించిన మద్యం బ్రాండ్లతో చాలామంది చనిపోయారని, నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూటమి పార్టీలు ప్రచారం చేశాయని గుర్తు చేశారు. విచ్చలవిడిగా మద్యాన్ని అమ్మడం వల్ల సామాన్య ప్రజల జీవితాలు ఛిద్రమవుతున్నాయని, నేరాల పెరుగుదలకు కూడా మద్యమే కారణమని అన్నారు. మద్యం విక్రయాలను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దుకాణాలు నిర్వహించాలని, అక్రమ అమ్మకాలను నిరోధించాలని, మద్యపానం వల్ల చనిపోయిన వారి బాధిత కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రత్తిపాటి నారాయణమ్మకు నివాళులు అర్పించిన పలువురు ప్రముఖులు...





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 :**

మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి ప్రత్తిపాటి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు స్థానిక పండరి పురంలోని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నివాసానికి విచ్చేసిన మాజీమంత్రి ఆలపాటి రాజా.మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్.యాగంటి దుర్గారావు. ప్రైవేట్ స్కూల్ అసోషియన్ యూనియన్ సభ్యులు ప్రత్తిపాటి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా నాయకులు పత్తిపాటి నారాయణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడ్ని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జి డి సీ సీ బ్యాంక్ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా.మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ. మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ ఎస్ సుభాని. మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్మోహన్.టీడీపి నాయకులు. మురకొండా మల్లి బాబు. షేక్ అజారుద్దీన్.జవ్వాజి బుచ్చిబాబు.తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతులుగా జీవనం సాగించాలి

**-ఎంపీపీ వెంకట లలిత కుమారి.**



**భట్టిప్రోలు పెన్ పవర్ సెప్టెంబర్ 17 :**

భట్టిప్రోలు మండలంలోని పెద్దపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమం మంగళవారం ఎంపీపీ డి లలిత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు.స్కూలు పిల్లలకు నులిపురుగుల బిళ్ల లు వేశారు.లలిత కుమారి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని వారు అన్నారు.పెద్దలు కనుక ఈ పిల్లల వలన కడుపులో నొప్పి రాకుండా తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం అనేక రోగ సమస్యలు తలెత్తుతాయి కనుక కనీసం ఆరు నెలలకు ఒకసారి ఈ బిళ్ళలు వేసుకుంటే మంచి ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లీలా, ఎమ్మెల్ హెచ్ పి ఆశ మరియు ఆశ కార్యకర్తలు స్కూల్ హెచ్చం స్టాఫ్ పాల్గొన్నారు.

## బిల్డింగ్ పనిచేస్తూ మిద్దెపై నుండి కింద పడడంతో కార్పెంటర్ మృతి?

**పోస్టుమార్టంకు తరలించిన పోలీసులు**

**పలమనేరు సెప్టెంబరు 17,(పెన్ పవర్):**

పలమనేరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వర్గాల కథనం మేరకు.. మంగళవారం కాలవపల్లి వద్ద గంటావూరు గ్రామానికి చెందిన కార్పెంటర్ వేలు ఓఇంట్లో కార్పెంటర్ వర్క్ చేస్తున్న సందర్భంలో, మిద్ది పైనుండి కిందపడి మృతి చెందాడని పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే మృతుడు వేలు మిద్ది పైనుంచి కిందపడి మరణించాడా? లేదంటే మరింకేదైనా కోణం ఉందా అనే విషయంపై పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.



## ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాలుక కోయమనడం ఉగ్రవాద వ్యాఖ్య కాదా మోడీ జీ?

**రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి యం రాధాకృష్ణ**

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17 :**



మహారాష్ట్రకు చెందిన శివసేన షిండే వర్గం శాసనసభ్యుడు సంజయ్ గైక్వాడ్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నాలుక కోసిన వారికి 11 లక్షలు బహుమానం ఇస్తానని ప్రకటించడం తీవ్రవాద చర్య కాదా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ ప్రశ్నించారు. శాంతి యుతంగా ఉన్న దేశంలో అశాంతిని రేపే విధంగా వ్యాఖ్యలు చేసిన వారెవరైనా, ఎంతటి వారైనా, ఏ పార్టీకి చెందిన వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. త్వరలో జరుగనున్న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఇండియా కూటమి సునామీలో కొట్టుకుపోవడం ఖాయమని గ్రహించి అక్కసుతో, ఓటమి భయంతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని రాధాకృష్ణ అన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన బాల్ థాకరే ను మాతృసంస్థ శివసేన ను అధికార దాహంతో వెన్నుపోటు పొడిచిన గైక్వాడ్ కు రాహుల్ గాంధీని విమర్శించే అర్హత, స్థాయి లేదని అన్నారు. అనుచితంగా, అప్రజాస్వామికంగా రెచ్చగొట్టే తీవ్రవాద వ్యాఖ్యలు చేసిన సంజయ్ గైక్వాడ్ ను తక్షణమే అరెస్ట్ చేసి దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర మరియు మహారాష్ట్ర ప్రభుత్వాలను రాధాకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలమ్మ గారి నాయకత్వంలో జరుగనున్న ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాస్వామ్య వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని గైక్వాడ్ వ్యాఖ్యలను తిప్పి కొట్టాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## కొల్లా వెంకయ్య 26వ వర్ధంతి సందర్భంగా వ్యాస రచన,పాటల పోటీలు..

**విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్**




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి సెప్టెంబర్ 17**

పెదనందిపాడు ప్రాంత ప్రజల అభిమాన నాయకుడు, స్వాతంత్ర సమరయోధుడు, శాసనసభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజల వాణిని సభలలో వినిపించిన కమ్యూనిస్టు ఉద్యమ నేత కొల్లా వెంకయ్య 26వ వర్ధంతి సందర్భంగా పెదనందిపాడు ప్రజలందరికీ ఉపయోగపడేలా మెయిన్ సెంటర్లో నూతన లైబ్రరీ భవనం మరియు కొల్లా వీరమ్మ హాలు కుటుంబ సభ్యుల ద్వారా నిర్మాణం జరుపుకొని ఈరోజు ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయడం జరిగినది.ఈ సందర్భంగా విద్యార్థులకు జరిగిన వ్యాసరచన,శ్రీ శ్రీ పాటల పోటీలలో విజేతలకు కొల్లా వెంకయ్య మనవడు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కొల్లా అమర్. శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చేతుల మీదగా బహుమతి ప్రధానం జరిగినది.ఈ కార్యక్రమంలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య , షేక్ గాలిబ్ షా , పమిడి శ్రీను , నార్నె హనుమంతరావు , అత్తలూరి షరీఫ్ , సయ్యద్ జమీర్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గృహ నిర్బంధంలో ఎమ్మెల్యే బూచేపల్లి...దర్శి ఎస్ఐ మురళీపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్...






**దర్శి, పెన్ పవర్ సెప్టెంబర్ 17**

ప్రకాశం జిల్లా దర్శి ఎస్సై మురళి, రామారావుల పై దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. పోలీస్ డ్యూటీ మరిచి పచ్చ కార్యకర్తలలా పని చేస్తున్నారని బుచేపల్లి ఆరోపించారు. ఎస్సై మురళి తీరుకు నిరసనగా మంగళవారం బూచేపల్లి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . ప్రభుత్వాలు శాశ్వతం కాదని, బాధ్యత తప్పి ప్రవర్తిస్తే నిరసన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. పార్టీ అధ్యక్షులు జగన్ దృష్టి కి తీసుకెళ్లి పోరాటం చేస్తామన్నారు. ఎస్ఐ, సిఐల పై జిల్లాఎస్పీ ద్రుష్టికి తీసుకొని వెళ్తామన్నారు. దర్శి నియోజకవర్గంలో ఎన్నికల తదనంతరం వైసీపీ నాయకులు కార్యకర్తలపై అధికార పార్టీ నాయకులు అధికారులతో పెద్దరెల్లిపోతున్నారని దాడులకు పాల్పడుతున్నారని ఆ దాడులను ఆపకపోతే తగిన విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. గత రెండు రోజుల క్రితం వినాయక మండపాల వద్ద కొత్త రెడ్డిపాలెం బొట్లపాలెం గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు దాడులకు పాల్పడినప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా వైసీపీ కార్యకర్తలపై కేస

## పీఎం ఆవాస్ యోజన పథకం ఇళ్లలో గృహప్రవేశాలు

**గుడ్లూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 17**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద నిర్మించబడ్డ ఇళ్లలో నిర్మాణాలు పూర్తి కావడంతో వాటికి గృహప్రవేశ కార్యక్రమం ఏర్పాటుచేసి లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇవ్వడం జరిగినదని హౌసింగ్ ఏఈ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలం పరిధిలో గల చిన్నలాటరఫి గ్రామమునందు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామీణ్ 2021- 2022 సంవత్సరంలో మంజూరై పూర్తి అయిన గృహములకు గృహప్రవేశ కార్యక్రమము జరిగినదన్నారు. మండలం లో మొత్తం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం క్రింద ఇరవై ఇల్లు మంజూరు కాగా, మూడు ఇల్లు పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు అందించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమములో చినలాటరపి గ్రామ పంచాయతీ సెక్రెటరీ తుళ్లూరు రవీంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సర్పంచ్ మొగిలి శివపార్వతి, ఎంపిటిసి నంబూరి శ్రీలక్ష్మి, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

